నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
19 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల




# ఒంగోలు ఎంపి అభ్యర్థిగా
# మాగుంట నామినేషన్ దాఖలు

కుటుంబ సభ్యులతో మరో సెట్టు దాఖలు
ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు పత్రాలు అందజేత
ముందుగా వల్లూరమ్మ గుడిలో మాగుంట కుటుంబం పూజలు
మరోసారి మాగుంట కుటుంబాన్ని ఆశీర్వదించండి
టిడిపి అసెంబ్లీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి
మీడియాతో ఒంగోలు ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి టిడిపి ఒంగోలు ఎంపి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. గురువారం ప్రకాశం భవనంలోని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దినేష్ కుమార్‌కు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. మాగుంట వెంట ఆయన తనయుడు మాగుంట ప్రణీత్‌రెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజేపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, ఘనశ్యాంలు ఉన్నారు. ఒంగోలు పార్లమెంట్‌కు మరో సెట్టు



మాగుంట గీతాలత ఒంగోలు పార్లమెంట్‌కి నామినేషన్ వేశారు. అదే విధంగా బూచి ఏడుకొండలు ఒంగోలు పార్లమెంట్‌కి నామినేషన్ వేసి ప్రకాశం భవనంలో రిటర్నింగ్ అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్‌కు పత్రాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాగుంట మాట్లాడుతూ టిడిపి ఒంగోలు పార్లమెంట్‌కి నామినేషన్ దాఖలు చేసినట్లు

మిగతా 3లో

# నేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటి నామినేషన్

## చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి - సింగరకొండపాలెంలో రెండో రోజు ఎన్నికల ప్రచారం

అద్దంకి, మేజర్‌న్యూస్: అయిదేళ్ల వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు మానసికంగా ఆర్థికంగా చితికిపోయారని మరలా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సాధించాలంటే చంద్రబాబుతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మండలంలోని సింగరకొండ పాలెంలో రెండో రోజు ఎన్నికల ప్రచారం గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌కు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గడపగడపకు పర్యటిస్తూ తెదేపా మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేయనున్న పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన పలు సమస్యలపై స్పందిస్తూ అధికారంలోకి రాగానే త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో సామాన్యుడి నుండి శాసన సభ్యుని వరకు ప్రశ్నించిన ప్రతి దళితులపై దాడులకు తెగబడ్డాడని డాక్టర్ సుధాకర్, అనితారాణి ఇలా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఇప్పటివరకు కేవలం మంది మార్బలానికి దోచిపెట్టడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న జగన్ అధికార యంత్రాంగానంతా ప్రత్యర్థులు, ప్రజలపై ఉపయోగిస్తూ పగ ప్రతీకారాలంటూ రాష్ట్రాన్ని 50 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లారని అన్నారు. మహిళలు, యువత, రైతులు, ఉద్యోగులు,

మిగతా 3లో



## ప్రజాకూటమితో సంక్షేమ రాజ్యం

రాష్ట్ర వ్యాప్తంగా ఫలితాల్లో వార్ వన్ సైడ్
వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి కొత్త శోభ
ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశంలో చేరిన వలపర్ల యువత

# తల్లీబిడ్డను కాపాడిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

కురిచేడు ప్రచారంలో ఉండగా డాక్టర్ లక్ష్మికి ఫోన్
ప్రచారం మధ్యలోనే ఆపేసి దర్శి హాస్పిటల్‌లో సర్జరీ
ప్రజల ప్రాణాలే ముఖ్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కురిచేడు ఎన్నికల ప్రచార సమయంలో వచ్చిన ఫోన్‌కాల్‌తో స్పందించడంతో రెండు నిండు ప్రాణాలు కాపాడారు. అబ్బాయిపాలెంకు చెందిన దర్శి వెంకట రమణకు పురిటి నొప్పులు రావటంతో దర్శిలోని ఎస్.ఎస్.ఆర్ హాస్పిటల్‌కు తరలించారు. సర్జరీ చేయాలని ఒంగోలు లేదా గుంటూరుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. ప్రయత్నంలో భాగంగా

మిగతా 3లో




## రోడ్డెక్కిన 'డిజె' ప్రచార రథాలు

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం
ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను సూచిస్తూ కదలిన ప్రచార ఆటోలు
ఆటోలను ప్రారంభించిన సతీమణి దామచర్ల నాగసత్యలత

12 లో...



## నేడే కోన నామినేషన్ బాపట్ల గడ్డ కోన అడ్డా అనేలా ప్రదర్శన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్యే కొన రఘుపతి నేడు నామినేషన్ సమర్పించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఉదయం 10 గంటలకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ఊరేగింపుగా బాపట్ల పట్టణ జి బి సి రోడ్ నందు శ్రీనివాస మహల్ వి సెల్యులాయిడ్స్ సమీపంలోని కొమ్మినేని అంకుల్ రైస్ మిల్ నుండి వేలాది మందితో వచ్చి పాత బస్టాండ్ మీదగా తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి కోన తన నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు.

## డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగు యువతఅధికార ప్రతి నిధి, మాజీ ఎంపీపీ మధుసూదన ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు గురువారం కొల్లూరు మండల పరిధిలోని లంక గ్రామాల్లో నక్కా ఆనందబాబు ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన సందర్భంగా ఆయా గ్రామాల చర్చిలలో ఏర్పాటు చేసిన కేకులను మాజీ మంత్రి టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్క ఆనంద్ బాబు కేకులను కట్ చేశారు. అదేవిధంగా మండల కేంద్ర మైన కొల్లూరులో కూడా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊస రాజేష్, కొల్లూరు మండల పరిధిలోని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఓట్లు గంపగుత్తగా కోన కే

**- మైనార్టీ నాయకులు**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల శాసనసభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి ని ఆయన నివాసంలో కలిసిన కర్నూలు ఎమ్మెల్యే ఆఫీజ్ ఖాన్, వక్స్ బోర్డ్ చైర్మన్, మైనార్టీ సెల్ వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వి ఖాదర్ భాషా వారితోపాటు బాపట్ల నియోజకవర్గంలో ఉన్న ముస్లిం మైనార్టీ నాయకులు కోన రఘుపతి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులందరూ తాము అత్యధిక మెజార్టీతో కోన రఘుపతి ని గెలిపించు కుంటామని హామీ ఇచ్చారు.

## సెబ్ స్టేషన్లో వాహనాల వేలం పాట

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎన్ఫోర్స్మెంట్ సూపర్నెంట్ బాపట్ల వారి ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీన నగరం సెబ్ స్టేషన్ నందు ఏపీ 39 టీ సి 0406 నెంబర్ గల ఆటోను మరియు ఏపీ 07 సి ఎల్ 6030 నెబర్ గల యమహా 2 విలర్ వాహనముకు వేలం వేయుట జరుగుతుందని నగరం సెబ్ సీఐ ప్రసాద్ గురువారం తెలిపారు. కావున 24వ తేదీ ఉదయం 11 గంటలకు నగరం సబ్బే స్టేషనలో వాహనముల వేలంలో ఆసక్తి గలవారు పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

# పేదల అభివృద్ధి టీడీపీ తోనే సాధ్యం: పూషడపు కుమార్ స్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పేదలకు అభివృద్ధి జరగాలన్న, సంక్షేమ పథకాలు అందాలన్న,కష్టాలలో అండగా ఉండాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి అని రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడుపు కుమార్ స్వామి అన్నారు. గురువారం మండలంలోని గుళ్ల పల్లి, తూర్పు పాలెం గ్రామాలలో శంఖారావం కార్యక్రమాన్ని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు నిర్వహించారు. మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతోనే పేదల అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. ఈ పథకాల ద్వారా పేద ప్రజల పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, బాపట్ల పార్లమె ఓంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, క్లస్టర్ ఇన్చార్జులు ఎంఆర్కే మూర్తి, ఉయ్యూరు శివకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, నాగుల పున్నారావు, నాగు ఓల నరేంద్ర, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, వంగర చక్రవర్తి, ఆకురాతి సుబ్రమణ్యం, వంగర శ్రీనివాసరావు, అక్కల రామ సుబ్బారెడ్డి, తాత సీతయ్య, మోర్ల సీతారామయ్య గౌడ్, ఏనుగుల కోటేశ్వ రరావు, ప్రసాదం వెంకటేశ్వరరావు, కాటూరి తిరుపతి రావు, సొంటి కోటయ్య, నాగుల రామకృష్ణ, గోపాల్ రావు పి, ఎడం సీతారామయ్య, పాల శీను, బాజీ, పి శ్రీనివాసరావు, కలగంటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ నుండి టీడీపీ లో చేరికలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన పది కుటుంబాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందినవారు తెలుగుదేశం పార్టీ లోచేరారు.గురువారం మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు సమక్షంలో ఆయన క్యాంపు కార్యాలయంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, గ్రామపంచాయతీ 16వ వార్డు మెంబర్ వంగర వీరయ్య,తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సుమారు పది కుటుంబాల వారు వారి అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు.ప్రముఖ వ్యాపారవేత్త ఉక్కడాల ఆనంద్, కొలుసు శ్రీమన్నారాయణ,భట్టిప్రోలు చేనేత సహకార సంఘం మాజీ డైరెక్టర్ తాడిపత్రి సత్య నారాయణ,ప్రముఖ అడ్వకేట్ కొనకాల ప్రసాదు టంటం శ్రీనివాసరావు, మాచర్ల వెంకటేశ్వరరావు (వెంకటేష్),దామర్ల నాగేశ్వరరావు, మేస్త్రి శ్రీను తదితరులున్నారు. వీరందరికి తెలుగుదేశం పార్టీ కండువాలు మెడలో వేసి పార్టీ లోని కి ఆనందబాబు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల లేనిన్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారికి ఆర్థిక సాయం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:అఖండ పౌండేషన్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కల్వరికి ఆర్థిక సహాయం చేయడం సంతోషదాయంగా ఉందని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, సెటిలర్ కళ్ళం హరినాద్ రెడ్డి, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ గౌడ్ అన్నారు.బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ నిర్వాహకులు 10, 000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జీవీఎల్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్న రవీంద్ర నన్ను సంప్రదించి చిన్నారికి ఆర్థిక సాయం చేయాలని కోరిన వెంటనే, ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ తెలియజేయడం జరిగిందని అలాగే ఆయన వెంటనే స్పందించి చిన్నారికి ఆర్థిక సహాయం చేయాలి అనడం ఆనందంగా ఉందన్నారు. రానున్న కాలంలో అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలను చేపడతామని, అఖండ ఫౌండేషన్ కి సహకరిస్తున్న సభ్యులందరూ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. చిన్నారి కల్వరి పుట్టిన మూడు నెలల నుంచి ఈ వ్యాధితో బాధపడుతుందని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం మార్చాల్సి వస్తుందని ఆమె తండ్రి రవీంద్రారెడ్డి తెలియజేశారు. మందులు ఖర్చు అధికంగా అవుతుందని గతంలో ప్రభుత్వం నుండి మందులు ఉచితంగా అందించే వారని కరోనా దగ్గర నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందటం లేదని ఆయన తెలిపారు. చిన్నారి కల్వరికి ప్రస్తుతం 11 సంవత్సరాలు ఉందని, అయితే రానున్న సంవత్సరంలో ఆపరేషన్ చేయించవలసి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల సీమలో సినిమాలు



బాపట్ల , మేజర్‌న్యూస్: శరవేగంతో వేగంగా పరుగులు తీస్తున్న డిజిటల్ విధానం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బాపట్లలో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తామని సినీ మాటల రచయిత కోన వెంకట్ వెల్లడించారు. నటులు, దర్శకులు, సాంకేతిక నిపుణులు, వర్ధమాన సినీ నటులు, నటనపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ బాపట్లలో శిక్షణ పొందే విధంగా ఇక్కడ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. బాపట్లలో సినీ స్టూడియో ఏర్పాటుతోపాటు, దానికి అనుబంధంగా ఏర్పాటు చేసే ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ద్వారా బాపట్ల సీమ ను సినీ పరిశ్రమలో ఒక భాగం చేస్తామని వెంకట్ అన్నారు. ప్రకృతి రమణీయత ఉట్టిపడేలా ఎన్నో అందమైన ప్రదేశాలు ఉన్న బాపట్ల సీమలో సినీ రంగానికి సరిగ్గా సరిపోయే సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ఇక్కడ రూపుదిద్దుకోబోతున్న సినీ రంగ అనుబంధ పరిశ్రమల ద్వారా కొన్ని వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందని అన్నారు. ఎందరో కళామతల్లి ముద్దు బిడ్డలకు కారా?నా గా విరాజిల్లుతున్న బాపట్ల ప్రాంతంలో అనుబంధ సినీ పరిశ్రమల ఏర్పాటు ఆలోచన సంతోషాన్ని కలిగించిందని కోన వెంకట్ అన్నారు. రాజకీయ రంగాన కోనా కుటుంబానికి ఇది రజతోత్సవ సంబరం.. పాతికేళ్లుగా ఆదరిస్తున్న జనానికి సినీ అనుబంధ పరిశ్రమల చేయటం ద్వారా ఈ కుటుంబం అందించే అభిమాన కానుకగా కోన వెంకట్ అభివర్ణించారు.

## బెల్ట్ షాపుల రూపంలో మద్యం విక్రయాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : ఎన్నికల కోడ్ ఆమలలో ఉన్నందువల్ల సెబ్అధికారులు బెల్ట్ షాపులను అరికట్టేరే కానీ గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేట్ వ్యక్తులు మద్యం బాబులు దగ్గర ఫోన్ నెంబర్ల ద్వారా విక్రయాలు కొనసా గిస్తున్నారు మంతెన వారిపాలెం , కూచి నపూడి, సజ్జ వారి పాలెం, చెరుకుపల్లి, ప్రాంతాల నుండి మద్యం కోటర్ బాటిల్స్ నిజాంపట్నంకి ప్రైవేటు వ్యులు తీసుకు వస్తున్నారు. రాత్రి సమయాలలో అమ్మకాలు బాటిల్ పై రూ 50 నుండి 70 దాకా అదనంగా ముందు బాబులు దగ్గర వసూలు చేస్తున్నారు. సెబ్ అధికారులు మాత్రం ప్రభుత్వ వైన్ షాపుల దగ్గర ఐదు నుండి ఆరు కోటర్ల బాటిల్స్ తీసుకు వెళ్ళే వారిని పట్టుకొని కేసులు పెట్టు తున్నరే తప్ప చాటు మాటున కొన్ని వందల బాటిల్స్ అమ్మే వారి జోలికి మాత్రం వెళ్ళటం లేదని గ్రామ ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

## కొత్తపేట ఎన్నికల ప్రచారంలో కరణం గీత, గోరంట్ల సుధారాణి



చీరాల, మేజర్‌న్యూస్: వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయవ ల్సిందిగా కరణం గీతా గోరంట్ల సుధరాణి వడ్లపట్ల శాంతిప్రియ గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనంశ్రీనివాసరావు,షేక్ కబీర్, రామకృష్ణ శర్మ, పి.వెంకటేశ్వర రెడ్డి, ఏ. అబ్దుల్, రాజు, జుబిల్, తోట శంకర్, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, 10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి రవి, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, చీరాల మండలం మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, మైనారిటీ సెల్ షేక్ మస్తాన్, అమర్తపూడి రమాదేవి, వాసి మల్ల బ్రదర్స్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఒంగోలు ఎంపి అభ్యర్థిగా మాగుంట నామినేషన్ దాఖలు

**మొదటి పేజీ తరువాయి** తెలియజేశారు. మాగుంట కుటుంబాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రజాసేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని టిడిపి అసెంబ్లీ అభ్యర్థులందరికీ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**వల్లూరమ్మ గుడిలో పూజలు**

టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లికి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నిర్వహించి అమ్మవారు కృపకుపాత్రులయ్యారు. ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా గురువారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన మాగుంట శ్రీనివాసుల రెడ్డి తొలుత వల్లూరమ్మ తల్లికి తన కుమారుడు రాఘవరెడ్డితో పాటు పలువురు నాయకులు సమక్షంలో వల్లూరమ్మ తల్లికి శ్రీనివాసులురెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఎంపీ ఎన్నికల నామినేషన్ మీద వల్లూరమ్మ తల్లి సన్నిధిలో సంతకాలు చేసి వల్లూరమ్మ తల్లి దీవెనలు పొందుకున్నారు. అదే సమయంలో మా గుంట శ్రీనివాస్ రెడ్డి అనుచరులు, ప్రముఖ టిడిపి నాయకులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ ఎన్నికలలో ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. టంగుటూరుకు చెందిన మాజీ ఎంపీపీ చదలవాడచంద్రశేఖర్ మళ్లీ ఒంగోలు పార్లమెంటు సభ్యులుగా గెలవాలని మాగుంట శ్రీనివాసులురెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు టిడిపి నాయకులు, మాగుంట అనుచరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మాగుంట వల్లూరు నుంచి బయలుదేరి ఒంగోలు వెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ నామినేషన్ పత్రాలు జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.థ

# ఉద్యోగుల హక్కులను కాలరాస్తే ఊరుకోం

**30 రోజుల పనికి జీతం, 30 ఏళ్ల సర్వీస్‌కి పెన్షన్ ఉద్యోగుల హక్కు**

**రౌండ్ టేబుల్ సమావేశంలో ఐక్య వేదిక చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగుల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉందని, 30 రోజుల పనికి జీతం, 30 ఏళ్ళ సర్వీస్‌కి పెన్షన్ ఉద్యోగుల హక్కు అని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షన్ల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్. సూర్యనారాయణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రంగా భవన్ నందు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్ లైక్ వేదిక రాష్ట్ర చైర్మన్ కె.ఆర్. సూర్యనారాయణ హాజరైయ్యారు. పలు విషయాలపై సమావేశంలో చర్చించారు. సిపిఎస్- జిపిఎస్ రద్దు పాత పెన్షన్ అమలు పెన్షనర్ లుకు ఎడిషనల్ క్వాంటం అఫ్ పెన్షన్ అమలు, 25వేల కోట్ల పైబడి ఉద్యోగులకు ఉన్న పెండింగ్ బకాయిలు, పిఆర్సి డి.ఏ ఏపీజీ ఎస్ఐ, బకాయిల చెల్లింపుపై స్పష్టమైన హామీ అనే అంశాలపై సమావేశం జరిగింది. ముందుగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో 30 రోజులు కష్టపడి పనిచేసిన తరువాత ఒకటో తారీకు జీతం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రెండు సంవత్సరాలు అప్రెంటిస్ పీరియడ్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వకపోవడం ద్వారా ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. వీరికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అదే సమయంలో సర్వీస్ రెగ్యులరేషన్ కోసం 9 నుంచి 10 నెలలు ఆలస్యం అయినందున ఆ పది నెలల జీతాన్ని గ్రామ సవార్డు సచివాలయ ఉద్యోగులకు బకాయిలను చెల్లించాల్సి ఉందన్నారు. ఐక్యవేదిక కో చైర్మన్ కరణం హరికృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 30 సంవత్సరాలుగా ఎలాంటి సర్వీస్ నిబంధనలు లేకుండానే రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయని వీటిపై సరైన పరిష్కార మార్గాలను అన్వేషించ డంలోనూ సూచించడంలోనూ అటు ప్రభు త్వాలు ఇటు ఉపాధ్యాయ సంఘాలు విఫల మయ్యాయని ఉపాధ్యాయులకు పదోన్నతి అనేది ఒక హక్కుగా సుప్రీంకోర్టు సూచించిన విషయాన్ని గుర్తు చేస్తు పదోన్నతిలో కలిగే ఇబ్బందులను తొలగించే బాధ్యత ప్రభుత్వ తీసుకోవాలని పేర్కొన్నారు. ఐక్యవేదిక సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు తలా తోకాలేని జిపిఎస్ విధానాన్ని తీసుకువచ్చి రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగులను నట్టేట ముంచారన్నారు. ఐక్య వేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి పి. వర కుమార్, ఏపీ సీపీఎస్‌ఈ ఏ పాండు రంగారావు, ఎన్ మోహన్ రావు, రాము, నర్సింగారావు, విజయ్ కుమార్, సురేష్, పివి నారాయణ, కే శ్రీనివాసులు, నాగేశ్వరరావు, మాధవి, రమణా రెడ్డి, రంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాను, మసూద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎరిక్షన్ బాబు నామినేషన్

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం టిడిపి కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం నామినేషన్ వేయనున్నట్టు తెలుగుదేశం ఒంగోలు పార్లమెంటు యుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అభివృద్ధి కోసం ప్రజాహిత పాలన కోసం టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు నామినేషన్ కార్యక్రమం శుక్రవారం ఉదయం 9గంటలకు యర్రగొండ పాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా ప్రారంభమవుతారన్నారు. తెలుగుదేశం పార్టీ బీజేపీ జనసేన నాయకులు, కార్యకర్తలు, కార్మిక సోదరులు రండి కదలి రండి వేలాదిగా తరలివచ్చి కార్య క్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమానులు, జూనియర్ ఎన్టీఆర్ అభి మానులు, జనసేన కార్యకర్తలు, బిజెపి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## మోడి పాలనలోనే దేశం సుభిక్షం

**- యోగయ్య యాదవ్ సమక్షంలో వైసిపి మహిళలు బిజేపి తీర్థం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :మోడీ పాలనలోనే దేశం సుభిక్షంగా ఉంటుందని, ఏపిలో వైసిపికి ఓటమి ఖాయమని బిజేపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ అన్నారు. బిజెపి ఒంగోలు పార్లమెంట్ ఎన్నికల కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. విజయరావు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి దేవరపల్లి శ్రీలక్ష్మిల ఆధ్వర్యంలో పలువురు మహిళలు వైకాపాను వీడి బిజేపిలోకి చేరారు. జిల్లా అధ్యక్షులు పి.వి శివారెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వై.సి యోగయ్య యాదవ్‌ల సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహజంగా ఎన్నికల సమయంలో సహజంగా అధికార పార్టీ వైపు గాని లేక ప్రతిపక్షం వైపు గాని చేరతారు, కాని ఇక్కడ బిజేపి పోటీలో లేనప్పటికీ బిజేపి సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## నేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటి నామినేషన్



**మొదటి పేజీ తరువాయి** వ్యాపారులు, కార్మికులు, వీరిలో అన్ని వర్గాలు ఈ ఐదేళ్ల జగన్ పాలనలో మానసికంగా ఆర్థికంగా చితికిపోయారని విద్యా, వైద్యం, ఉద్యోగం పారిశ్రామిక రంగాలన్నీ కుదేలయ్యాయని అన్నారు.

నేడు ఎమ్మెల్యే గొట్టిపాటి నామినేషన్ ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నామినేషన్ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరగనుంది. ఉదయం 9:30 నిమిషాలకు భవాని సెంటర్ వద్ద గల వేయి స్తంభాల ఆలయం నుంచి ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వద్ద నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అద్దంకి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ర్యాలీలో పాల్గొనే వాహనదారులు తమ వాహనాలకు ఎటువంటి జెండాలు కట్టరాదని, వాహనంపై కూర్చున్న వ్యక్తులు మాత్రమే జెండాను పట్టుకుని కూర్చోవాలని తెలిపారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించి విజయవంతానికి సహకరించాలన్నారు.

## తల్లీబిడ్డను కాపాడిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**మొదటి పేజీ తరువాయి** గొట్టిపాటి లక్ష్మికి బంధువులు ఫోన్ చేశారు. స్పందించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రచారాన్ని మధ్యలో ఆపివేసి నర్సింగ్ హెూంలో ఆపరేషన్ చేసి తల్లి, బిడ్డను రక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల బిజీలో రాజకీయం ప్రచారం కన్నా ప్రజల ప్రాణాలు ముఖ్యం అన్నారు. ఓ తల్లి ప్రసూతి నొప్పులతో అల్లాడిపోతుంటే తాను అభ్యర్థి కన్నా ముందు ప్రాణాలు కాపాడే వైద్యురాలినంటూ, ఆ నిండు గర్భిణీ ఆవేదనను గమనించిన డాక్టర్ లక్ష్మి ఆపరేషన్ చేసేందుకు సిద్ధమయ్యారు. సురక్షితంగా డెలివరీ చేసి తల్లీ బిడ్డ ప్రాణాలను కాపాడారు. నన్ను, నా తన కాపాడారని, ఆ దేవుడే దేవతలాగా పంపారని ఆ తల్లి వేనోళ్ల కొనియాడుతున్నారు. ఈ దర్శిలో డెలివరీ చేసే ఆసుపత్రి కూడా మంచిది లేదమ్మా, నువ్వు ఇక్కడే హాస్పటల్ పెట్టాలమ్మా. మాలాంటి తల్లులు మళ్ళీ ఇలాంటి కష్టాలు పడకుండా చూడాలమ్మా అంటూ బావోద్వేగంతో డాక్టర్ లక్ష్మిని ఆ తల్లి కోరింది. దీనిపై స్పందించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నేను ఒకడాక్టర్‌గా ఒక తల్లిగా దర్శి ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కురిచేడులో ప్రచారాన్ని అర్థాంతరంగా ఆపివేసి బిడ్డ ప్రాణాలను కాపాడగలగడం ఆనందంగా ఉందన్నారు. ఆ తల్లి మొహంలో ఎనలేని సంతోషాన్ని చూడగలిగాను. నేను డాక్టర్‌గా చెప్తున్నా దర్శి ప్రజలకు వైద్యపరంగా నేను ఎల్లవేళలా సేవలందిస్తానని మీ అందరికీ హామీ ఇస్తున్నానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

## వైసీపీకి కనిగిరి కంచుకోట



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం వైసీపి కి కంచుకోట లాంటిదని ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే విజయం మనదేనని మాజీ ఎమ్మెల్యే వైసీపి నాయకులు కదిరి బాబురావు అన్నారు. స్థానిక వైసీపి కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ తాను కూడా టిక్కెట్ ఆశిం చానని సామజిక న్యాయంలో భాగంగా దద్దాల నారాయణయాదవ్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేద ని వైసీపి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని చెప్పారు. 2019 ఎన్నికల అనంతరం చంద్ర బాబు తనకు కనిగిరి ఇం చార్జి ఇస్తానని చెప్పి మోసం చేసాడని చెప్పా రు. నాయకులు గ్రామాల్లో ఉండి ఇంటి ంటా తిరిగి వైసీపి పథకాలు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు పడేలా కష్టపడి పని చేయాలని తెలిపారు .టీడీపి ఎత్తులను చిత్తు చేసేలా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, సర్వేలు కరెక్టు కాదని 2024లో సీఎంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయమని ధీమా వ్య క్తం చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దు ల్ గఫా ర్, పీడీసీ సీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి యం పిపి డి.ప్ర కాశం, జడ్పిటీసి ఎమ్.కస్తూరిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, వాసవీ సత్రాల చైర్మన్ దేవకీ వెంక టేశ్వర్లు, నాయకులు ఎస్.గోవర్ధన్ రెడ్డి, ఎస్.మో హన్ రెడ్డి, షేక్ ఫయాజ్ ,కదిరి రమణయ్య, పిల్లి లక్ష్మి నారా యణరెడ్డి, డిష్ జిలాని, బొట్టు శ్రీను, మస్తాన్ వలి ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి - అశోక్ బాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: సమాజ హితవు కోరి సమాజ ం లోని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్ బాబు అన్నారు. మండల గ్రామమైన పల్లికోనలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురు వారం నాడు సమారాధన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశోక్ బాబు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి సమారాధన కార్యక్రమ ంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రముఖ లాయర్ శేరు శ్రీనివాసరావు, ఎంపీపీ దావూరి వెం కటలలిత మల్లేశ్వరరావు, ఆళ్ళ మూడి సర్పంచ్ పెద్దింటి రాంబాబు,పల్లికోన సర్పంచ్ బుల్లెద్దు ప్రతాప్ పలువురు వైసీపీ నాయకులు కార్య కర్తలు అభిమానులు భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి తెలుగుదేశం లో చేరిన నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండలం కొత్తపాలెం పంచాయతీ కి చెందిన కొపనాతి కృష్ణారావు, మోక సాయి బాబు,నగరం మండలం చిరకాలవారిపాలెం గ్రామ నాయకురాలు చిరకాల శివ నాగమల్లేశ్వరి లు గురు వారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి లో చేరారు వీరికి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పంతాని మురళీ ధ రావు, కొక్కిలగడ్డ వెంకటేశ్వరరావు, దండుప్రోలు వెంక టేశ్వ రరావు(డి.వి.ఆర్) చింతల సుబ్బారావు, విచారపు వీర య్య, లుక్కా గుడారంకయ్య, పిన్నిబోయిన చింతా రా వు, ఆళ్ల పూర్ణచంద్రరావు, ముని సుబ్బారావు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: మంత్రి సురేష్



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 22న కొండేపి నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను కొం డేపి తహసిల్దార్ కార్యాలయం నందు నామినేషన్ వేస్తు న్నందున మండలంలోని నాయకులు కార్యకర్తలు జయ ప్రదం చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. టంగుటూ రులోని వైకాపా పార్టీ కార్యాలయము నందు మండలం లోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ ఈనెల 22న తాను కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా టంగుటూరు మం డలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాయకులు సమన్వ యంతో కలసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికలలో కొం డపిలో వైకాపాను గెలిపించి నియోజకవర్గ వైకాపా సత్తా చూపాలని తెలిపారు. కొండపి నియోజకవర్గం లోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు కనివిని ఎరుగని రీతిలో చరిత్రలో నిలిచి పోయేలాగా నామినేషన్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు చింతపల్లి హరి బాబు, పుట్ట వెంకటరావు, చక్క రాజేశ్వరరావు, కొమ్ము ప్రభుదాసు, ఏఎంసీ డైరెక్టర్ సురేంద్ర, తక్కెళ్ళపాడు సుధాకర్, చిన్న ఆదినారాయణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి కొరకు తెలు గుదేశం జనసేన బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్ర అభివృద్ధి చేసుకుందామని రేపల్లె నియోజకవర్గం కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ కోరారు. గురువారం మండల పరిధిలోని వడ్డివారి పాలెం, బొందలగరువు పంచాయితీ లలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ఉమ్మడి పార్టీల మేనిఫెస్టో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి గ్రామ ప్రజలందరికీ వివరిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని భారీ మెజారిటీతో గెలిపించి రాష్ట్రన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని గ్రామం ఓలోని వాడ వాడాలా అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచా ఓరం నిర్వహించారు. గ్రామంలో ఎల్ఈడి స్క్రీన్లు తోనూ, కళాకారుల డప్పులు ప్రదర్శనలతో ప్రచార పర్వంను నిర్వహిస్తూ, కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీతోనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ కరపత్రాలు పంచుతూ మహాశక్తి



పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళా సంక్షేమ పథకాల క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 3 గ్యాస్ సిలిండర్లు, తల్లి వందనం కింద ప్రతి విద్యార్థి కి ఏడాదికి రూ.15,000 లు, ఆడబిడ్డ నిధి కింద నెల నెల రూ.1,500 లు అందించటం జరుగుతుందన్నారు. రైతులకు అన్నదాత పథకము కింద ఏడాదికి రూ.20 వేలు, ఇంటింటికి కుళాయిలు, నిరుద్యోగులకు నిరు ద్యోగ భృతి ప్రతినెలా రూ.3000 లు ఉద్యోగం వచ్చే వరకు అందిస్తామని హామీ ఇచ్చారు. యువత కు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి, అలాగే పేదలను అభివృద్ధిలోకి తీసుకెళ్లే పూర్ టు రిచ్ పథకము, బీసీ సంరక్షణ చట్టం, తదితర పథకాల గురించి ఇంటింటికి వివరించారు. బటన్ నొక్కి ప్రజలను నెత్తిన పన్నుల బాదుడు చేస్తున్న ముఖ్య మంత్రి జగన్ ను వచ్చే ఎన్నికల్లో ఓటు బటన్ నొక్కి గద్దె దింపాలని గ్రామ ప్రజలను కోరారు. యువతకు ఉపాది కల్పించడమే టిడిపి లక్ష్యమని, మహిళల అభివృద్ధి ధ్యేయమని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగాలంటే కేవలం టిడిపి తోనే సాధ్యమని హామీ ఇస్తూ అమూల్యమైన రెండు ఓట్లును ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి, రెండవది బాపట్ల ఎంపీ అభ్యర్థి టి. కృష్ణ ప్రసాద్ కు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపిం చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జన సేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ యంపీ అభ్యర్థి చెవిరెడ్డిని కలిసిన ప్రజాప్రతినిధులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కలిశారు. గురు వారం కనిగిరిలో చెవిరెడ్డిని కలిసి మండలంలో వైసిపి గెలు పు మెజార్టీ లక్ష్యంగా ప్రచారం చేస్తున్నట్లు అదేవిధంగా కని గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ చేపడుతున్న ప్రచారానికి విశేష ప్రజాస్పందన వస్తు న్నట్లు మండలంలో అన్నివర్గాల నాయకులను సమన్వయం చేసుకుని వైసీపీ భారీమెజారిటీ సాధించే విధంగా కృషిచే స్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమన్వయంగా కష్టపడి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుకు తిరిగి వైసీపీ ప్రభుత్వం రావలసిన ఆవశ్యకతను ప్రజలకు వివరించి మరింత మెజారిటీ సాధించాలని నాయకులకు సూచించారు. యంపీ



అభ్యర్థి చెవిరెడ్డిని కలిసిన వారిలో జడ్పిటిసి మేకల శ్రీనివాసులు యాదవ్, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నియోజకవర్గ వైసిపి నాయకులు ముత్యాల నారా యణరెడ్డి(సర్పంచ్), పాలగుల్ల మల్లికార్జునరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, డి.జయరెడ్డి, చోడా రవిచంద్రారెడ్డి, ఇండ్ల బాలయ్య, పలువురు ఉన్నారు.

## వేటపాలెం అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ బాధితులతో ఆమంచి సమావేశం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం అనుమల్లిపేటలో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సీనియర్ సిటిజన్ జాగాబత్తుని రమేష్, గౌరాబత్తుని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. కోఆపరేటివ్ బ్యాంకు బాధితులు వారి సమస్యలు పరిష్కారం కోసం పూర్తిగా అండగా ఉంటానని ఈ సమావేశంలో ఆమంచి హామీ ఇచ్చారు. ఎవరైతే బాధితుల సొమ్ము తిరిగి చెల్లించకుండా కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో బ్యాంకు చైర్మన్ డైరెక్టర్లు ఇష్టానుసారంగా రికవరీ సొమ్ముకు చెల్లించకుండా బాధితులని ఇబ్బందులు పెడుతున్నారని వారికి పూర్తిగా చట్టపరంగా న్యాయం జరిగే వరకూ నా వంతు కృషి చేస్తానని ఆమంచి తెలియజేశారు. తదుపరి రిటైర్డ్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ సుమారు 600 కుటుంబాలు వారు బ్యాంకులో సొమ్ము పోగొట్టుకొని నష్టపోయారని అనేకమంది చనిపోయారని చాలామంది పేదవారు డబ్బులు దాచుకుంటే ఆ డబ్బులు బ్యాంకు సంబంధించిన వారు తన వ్యక్తిగత అవసరాల కోసం వారి ఆస్తిపాస్తులు పెంచుకునే దానికోసం వాటిని వాడుకొని అందరిని బజారుపాలు చేశారని తెలియజేశారు. బ్యాంకు బాధితులకు అండగా



ఉంటానన్న ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారని మేమందరము కలిసి వారిని గెలిపిస్తామని సభాముఖంగా బాధితులు తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం అధ్యక్షులు, చీరాల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కొమరగిరి వెంకట ప్రసాద్, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, బండ్ల బాబు, జడ్.రమేష్, బ్రహ్మానందం, జి.శ్రీనివాసరావు, పట్టాభి, సేనాని మాస్టర్, సుధాకరరెడ్డి, రమణ రెడ్డి, ఎన్.వీరాం జనేయులు, రంగనాయకులు, ఆంజనేయులు, డి.వెంకటే శ్వర్లు, దేవన జయరావు, మాణిక్యాల రావు, బాలాజీ, సుబ్బ నాగులు, అరుణ్, సదాశివం, గంగాధరం, బ్రహ్మం, వంక సురేష్, ఎస్కే సత్తార్, మాజీ ఎంపీటీసీ గాత్రం ఉమా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కు జగన్ రెడ్డి కి ఎంతో వ్యత్యాసం ఉంది



రేపల్లె, మేజర్‌న్యూస్:రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) అన్నా రు. నియోజకవర్గ ప్రజలను తన సొంత వ్యక్తులుగా చూసుకుంటు, అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే అనగాని సత్య ప్ర సాద్ నిరంతరం శ్రమిస్తున్నారని అన్నా రు. గురువారం పట్టణంలో శంఖారావం కార్యక్రమం నిర్వహించి ప్రతి ఇంటిని సందర్శించి కూటమి ప్రభుత్వ%శీ% అధికారులకు రాగానే అందించబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భ ంగా జిఎస్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెబితే నమ్మకండి అని మిమ్మల్ని దోచేస్తాడని గుర్తు చేశారు. తల మీద చెయ్యి ,వేస్తాడు ముద్దులు పెడతాడు మోసం చేస్తాడని గుర్తు చేశారు. జగన్ వస్తే పోలవరం పూర్తి కాదని చెప్పాం 70 శాతం పూర్తయిన పోలవరం పూర్తిగా కాకుండా వదిలేసారని విమర్శించారు. సహజ వనరులను దోచే స్తాడని చెప్పామని, భూ బకాసుర్లు వస్తార ని చెప్పినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడి నిర్మాణం పట్ల ఎందుకు అంత నిర్లక్ష్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణం అంకమ్మ చెట్టు సెంటర్ లో ఉన్న సాయిబాబా మందిరాన్ని అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలతో రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేసిన నిర్మాణం చేపట్టలేదని జనసేనపార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆరోపించారు. గురువారం ప్రజాసమస్యలపై విడతలవారీగా చేస్తున్న యుద్ధం పేరుతో జనసేనపార్టీ, తెలుగుదేశం పార్టీ మరియు బిజెపి పార్టీల నాయకులతో కలిసి చేస్తున్న ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాసంశెట్టి మాట్లాడుతూ పూజారిని వైసిపి నాయకులు బెదిరించారని,అధికార పార్టీ నాయకులు భక్తులకు దేవుడికి మధ్య ఉన్న సహవాసానికి విఘాతం కలిగించారని, ప్రజల మనోభావాలను అవమానిం చారని మండిపడ్డారు. దేవుడిని,భక్తులను మోసం చేసిన అధికారపార్టీ నాయకుల ఆగడాలు పెచ్చుమీ రాయని విమర్శించారు. వాస్తవానికి రోడ్డు విస్తరణలో భాగంగా మందిరం యొక్క స్థలం అడుగున్నర



మాత్రమే పోవలసింది కానీ.., అధికార పార్టీ నాయ కులు మాయమాటలతో వారం రోజుల్లో నూతన మం దిర నిర్మాణం యొక్క శంకుస్థాపన చేస్తామని, అద్భు తంగా మందిరాన్ని నిర్మిస్తామని, మందిరాన్ని అభివృద్ధి చేస్తామని వైసిపి నాయకులు పూజారి కి,భక్తులకు మాట ఇచ్చి ఫిబ్రవరి నెలలో గుడి మొత్తం కూల్చిం ేశారని తెలియజేశారు. ఇప్పటి వరకూ పట్టించుకున్న దాఖలాలు లేవు అని దుయ్యబట్టారు. అంతేకాకుం డా26 సంవత్సరాలుగా ఉన్న ఈ సాయిబాబా గుడిలో 2008 సంవత్సరం లో సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించారని 1,2,3,4,28 వార్డుల్లో ఉన్న భక్తులు నిత్యం మందిరానికి వచ్చి సాయిబాబా వారిని దర్శించుకోవడం జరుగుతూ ఉండేదని మందిరం కూల్చివేయడం వలన, నూతన మందిరం నిమిత్తం శంకుస్థాపన చేయకపోవడం, అసలు ఈ ప్రాంతానికి ఎటువంటి అరిష్టం జరుగు తుందోనని భక్తులు మనోవేదనకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అనగానికి రేపల్లె నియోజకవర్గ ప్రజలు భారీగా ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దేవగిరి శంకర్, మలిశెట్టి సాయి, కూనపరెడ్డి జగదీష్, ఈపూరి సురేష్, పరిశా పవన్ కళ్యాణ్, సాధిక్ బేగ్, షేక్ జుబేర్, షేక్ అక్రమ్ తెలుగుదేశం నాయకులు జడల రాజు , దేవగిరి రంగ బిజెపి నాయకులు, అన్నం సాయి వర ప్రసాద్, సురేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సోదరీ గీత



రాచర్ల, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే అవ్వ తాతలకు రూ.4వేలు, వికలాంగులకు 6వేల రూపాయలు పెన్షన్ ప్రతీ నెల ఇంటి వద్దకే వచ్చి అందజేయడం జరుగుతుందని అశోక్ రెడ్డి సోదరి గీత ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాచర్ల పంచాయతీలోని ఫారం గ్రామం, ఎస్.పి.జి పాలెం ఏబీఎన్ పాలెంలలో ఇంటింటికి తిరిగిన వారు టిడిపి జనసేన బిజెపి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్ రెడ్డి గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పక్కా గృహాలు, పెన్షన్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులో ఉంటారని ప్రజా సమస్యలను పరిష్కరించటమే వారి ధ్యేయమన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా మే 13న జరిగే ఎన్నికల్లో స్థానిక నాయకుడు, ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుపై ఓటు వేయండి, అశోక్ రెడ్డిని గెలిపించండి

**- 3వ వార్డు ఇంటింటి ప్రచారంలో అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిల ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి గెలుపే లక్ష్యంగా వారి సతీమణి పుష్పలీల గిద్దలూరు పట్టణంలోని 3వ వార్డులో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో అశోక్ రెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సమయంలో గిద్దలూరు పట్టణంలో ఎంతో అభివృద్ధి చేశారని, పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించారని ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులోనే ఉంటారని, గిద్దలూరు నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాస రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పట్టణ కౌన్సిలర్లు, పట్టణ టీడీపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరణంకు సర్వోదయ కాలనీ వాసుల మద్దతు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని సర్వోదయ కాలనీ గ్రామ వాసులు కప్పల హేన, (మాజీ వార్డ్ మెంబర్) తేళ్ల నరసింహ, తేళ్ల కోటయ్య, అనపర్తి ఏసుబాబు, అనపర్తి ఏసోబు, బోడిపోగు సురేష్, తప్పెట రవి, దూరపల్లి ఆకాష్, చీరాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌లు కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. రాబోవు ఎన్నికలలో మీ విజయానికి మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి తప్ప కొత్తగా ఏమి లేదు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరునియోజకవర్గం పరిధిలోని గ్రామాల లో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు,వేమూరు నియోజకవర్గ కూటమి బలపరిచిన అభ్యర్థి నక్కా ఆనందబాబు ఎన్నికల ప్రచారం జనసందోహం మధ్య గ్రామాల లో నిర్వహించారు. గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు దండ వేసి కేక్ కట్ చేసి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. అడుగడుగునా జనం నీరజనాలు, మహిళలు హారతుల తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ నేను వేమూరు నియోజకవర్గం లో 3 సార్లు పోటీ చేసి,రెండు సార్లు గెలుపొందానని నేను నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ఇప్పుడున్న ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని,వైయస్సార్‌సీపి అధికారంలోకి వచ్చిన రెండు నెలలలో చెక్ డాం కడతామని శంకుస్థాపన చేశారు.లంక గ్రామాల రైతులతో పాలాభిషేకాలు చేపించుకున్నారు.చెక్ డాం లేదు ఏమీ లేదు.ముఖ్యంగా లంక గ్రామాలన్ని బ్యాక్ వాటర్ తో ఇబ్బంది పడుతున్నారన్నారు. సముద్ర వాటర్ వెనక్కి వస్తుందని,ప్రజలు ఉప్పు నీటితో పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళిత వాడల్లో బీసీ కాలనీల లో సిమెంట్ రోడ్లు వేసాం. ఇప్పుడున్న ప్రభుత్వం ఒక్క రోడ్డు కూడా వేయలేదని తెలిపారు.రానున్న ఎన్నికలలో ఇప్పుడు 4 వ సారి మీ ముందు కు వచ్చాను.నా మీద 3 సార్లు పోటీ చేసిన వ్యక్తి 6 నెలల క్రితం నియోజకవర్గం వదలి పారిపోయాడు. మీరు గమనించండి ఎక్కడ నుండో వచ్చిన వ్యక్తి ని ఇక్కడ పోటీ కి పెట్టారు.నేను ఎప్పటికి మీ వాడిని మీ మధ్య వుండే వ్యక్తి ని అంతా బాగుంటే 5



వ సారి కూడా వేమూరు నియోజకవర్గం నుండే పోటీ చేస్తాను.సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను అఖండ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించవలసిందిగా, అలాగే బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపవలసిందిగా కోరుతున్నానన్నారు. అదేవిధంగా అధికారం లో ఉన్న జగన్ మోహన్ రెడ్డి చేతకానితనం తో పెన్షన్ లు ఇవ్వలేక చంద్రబాబు నాయుడు మీద నెపంవేసి మాట్లాడుతున్నాడు.సచివాలయం సిబ్బంది 11 మంది వుంటారు,ఊరి కి వచ్చి 300 నుంచి 400 పెన్షన్ లు ఉంటాయి,వారి చేత ఇప్పించవచ్చు. వక్రబుద్ధితో ప్రతిపక్షాల మీద నెపం నెట్టాలని చూస్తున్నాడన్నారు.ఈ గ్రామాల లో నేను వున్నప్పుడు చేసిన అభివృద్ధి తప్పితే కొత్త గా చేసింది ఏమి లేదు.మిగిలిపోయిన పనులు ను అధికారం లోకి వచ్చిన 3 నెలలు లోపు పూర్తి చేస్తానని ఆనందబాబు అన్నారు. మన జిల్లా లో ఏర్పాటు చేసిన రాజధాని ని నాశనం చేసాడు. చదువుకున్న పిల్లలు చెప్పండి మీకు పరీక్షలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది అంటే మీరు వ్రాయగలరా.పెన్షన్ ను రూ 3 వేలు చేస్తాను అని చెప్పి విడతల వారి గా పెంచడానికి 4 సంవత్సరాలు పట్టింది.మేము అధికారం లోకి వచ్చిన వెంటనే 4000 రూపాయలు పెన్షన్ పెంచి ఇంటి వద్దకే పెన్షన్ ఇస్తామన్నారు.బీసీ లకు 50 సంవత్సరాల కు పెన్షన్ అందిస్తామని.దళితులకు రాజ్యాంగం ద్వారా కల్గిన హక్కుల ను కాలరాసాడన్నారు.అంబేద్కర్ విదేశీ విద్య పేరు తీసివేసి జగన్ పేరు పెట్టుకున్నాడని,దళితుల కోసం పెట్టిన 27 పథకాలు రద్దు చేసాడని ఆయన విమర్శించారు.ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది కి అమ్మ ఒడి ఇస్తానని చెప్పి ఇంట్లో ఒక్కరికే ఇచ్చాడన్నారు .మేము అధికారం లోకి వచ్చాక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమంది కి రూ 15 లు అందిస్తామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా మాతో కలిశారని,రాబోయే రోజుల్లో ఉమ్మడి కార్యాచరణ తో పరిపాలన సాగిస్తామన్నారు.మే 13 వ తేది న జరుగనున్న ఎన్నికల లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు.ఈ కార్యక్రమం లో వేమూరు నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయ కర్త ఊసా రాజేష్, కొల్లూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్,జనసేన పార్టీ నాయకులు బొందాలపాటి చలమయ్య,సుంకర రాంబాబు గుమ్మడి శివ,సుంకర శ్రీనివాసరావు, వేములపల్లి మోహన్ కృష్ణ, కాసరనేని మోహన్ బోయపాటి తేజ,లక్ష్మీ జ్ఞానానంద భగవాన్, కంచర్ల కోటేశ్వరావు, బుర్రి జగన్, యడ్ల శ్రీను,మున్నంగి విజయ్, కొల్లూరు శ్రీధర్,తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వసంత నవరాత్రుల పూజలు సమాప్తం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శుక్ర వారోత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు శ్రీరామ మరియు శ్రీ లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం జరిగినదని శుక్రవారం ఉత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగాది నుండి నవమి వరకు తొమ్మిది రోజులు పూజ అనంతరం పదో రోజు కార్యక్రమాన్నిఅద్దేపల్లి ఆదెయ్య చెరువు వద్ద గల శ్రీ కోదండ రామాలయం లోశ్రీరామ మరియు లలితా సహస్రనామ పారాయణ నిర్వహించామన్నారు.రామ భక్తులందరూ రామరాజ్యం కావాలని కోరుకుంటూ,నిరంతరము ఉగాది నుంచి శ్రీరామ నామ జపంతో ఆలయాలు మరియు మందిరాలన్నీ కూడా భక్తి పారవశ్యం రామ నామములో మునిగిపోయాయన్నారు. అయోధ్య రామ మందిర నిర్మాణం తరువాత అయోధ్య కిరణాలు,అంతట వ్యాపించి ఆరామచంద్రుని యొక్క



అనుగ్రహాన్ని పొందాలని,సదా ఎల్లవేళలా రామనామ జపం చేస్తూ మానవాళి తరించాలని,కోరుకుంటూ ఈ వసంత నవరాత్రుల కార్యక్రమాన్ని అత్యంత అద్భుతంగా నిర్వహి ంచామని అరుణకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూను గుంట్ల కన్యాకుమారి,యెండూరి సూర్య ప్రభ, హేమలత,దర్శి శశికళ,మద్దుల నలిని,మానేపల్లి ధనలక్ష్మి, రమాదేవి,నాగమణి,కే అరుణ, మాటూరు గృహలక్ష్మి, తూను గుంట్ల శ్రీవాణి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నిత్యవసరాలు అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు

**- పలు దుకాణాలపై కేసులు నమోదు**



బల్లికురవ, మేజర్‌న్యూస్: నిత్యావసరాల తో పాటు ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తూనికలు,కొలతల శాఖ ఎస్సై నాగేశ్వరరావు హెచ్చరించారు. మండల కేంద్రంలోని నాలుగు కూడ లిలో అధిక ధరలకు విక్రయాలు సాగి స్తున్న 4 దుకాణాలపై తూనికలు కొల తల శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా తూనికలు, కొలతలు అధికారి నాగేశ్వ రరావు మాట్లాడుతూ కొనుగోలుదారుడి ఫిర్యాదు మేరకు దుకాణాల్లో అన్ని ప్యాకెట్లను పరిశీలిం చామన్నారు. నిత్యా వసర సరకులతో పాటు ఇతర వస్తువు లను ఎవరైనా అధిక ధరలకు అమ్మితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైనా అధిక ధరలకు విక్ర యిస్తే వినియోగదారులు తమ దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచిం చారు.

# వైకాపా పాలనలో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించింది

నగరం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిందని, పార్టీలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావు, రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌లు అన్నారు. గురువారం రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక మండల పరిధిలోని బోరమాదిగపల్లి, బెల్లంవారి పాలెం, న్యూ అంబేడ్కర్‌నగర్, ఏలేటిపాలెం, చిరకాలవారి పాలెం, సజ్జావారిపాలెం గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థతో ప్రతి గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందాయని, అలాంటి వ్యవస్థ ను రూపుమాపేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నో కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందే



దుకు సహకరించాలని మోపిదేవి అభ్యర్థించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, బాపట్ల బుడా చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, మాజీ ఎంపీపీలు చందోలు దేవదాసు, వైకాపా నాయకులు బోయినపల్లి రాఘవరావు, మోపిదేవి రాజీవ్, నిజాంపట్నం కోటేశ్వరరావు, మండలంలోని ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కోదండ సీతారాముల గ్రామోత్సవం

**- పూజల్లో కదిరి బాబురావు దంపతులు, కుటుంబ సభ్యులు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారి పల్లె గ్రామంలో శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నందు నిర్వహిస్తున్న 39వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి శ్రీకోదండ సీతారామ లక్ష్మణ స్వామివార్ల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టరు మీద పల్లకీనందు స్వామివార్లను ప్రతిష్ఠించి అనంతరం పూజలు నిర్వహించి కర్పూరహారతులు ఇచ్చి మేళతాళాలు బాణసంచా పేలుళ్ళమధ్య భక్తుల గోవిందా రామనామస్మరణలతో గ్రామంలో అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామోత్సవంలో కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు దంపతులు కుటుంబ సభ్యులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. అదేవిధంగా గురువారం ఉదయం స్వామివార్లకు గ్రామంలో వసంతోత్సవం నిర్వహించి తదుపరి అలంకరణచేసి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి వనమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కమిటీ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బూచేపల్లి నామినేషనుకు భారీగా తరలిన వైసీపీ శ్రేణులు

**– స్వర్గీయ బూచేపల్లి సుబ్బారెడ్డి స్మృతి ఘాట్ వద్ద నివాళుర్పించిన బూచేపల్లి కుటుంబ సభ్యులు, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, వైసీపీ శ్రేణులు**



చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: దర్శి వైసీపి అభ్యర్థి డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి నామినేషన్‌కు గురువారం చీమకుర్తి నుండి భారీగా వైసీపి శ్రేణులు బయలుదేరి వెళ్లారు. తొలుత చీమకుర్తిలోని బూచేపల్లి స్వగృహం వద్ద నుండి దర్శి వైసీపీ అభ్యర్థిగా డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి నామినేషను వేసేందుకు వెళుతున్న సందర్భంగా డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు వైసీపి అభ్యర్థి మేరుగ నాగార్జునకు వైసీపి శ్రేణులు గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక బూచేపల్లి కమలాకర్ రెడ్డి పార్కులో స్వర్గీయ బూచేపల్లి సుబ్బారెడ్డి స్మృతి ఘాట్ వద్ద బూచేపల్లి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. వారితో పాటుగా రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున స్మృతిఘాట్ వద్ద పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం నామినేషన్ వేసేందుకు వెళుతున్న డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి వెంట భారీ ర్యాలీగా చీమకుర్తి నుండి వేలాది మంది వైసీపి నాయకులు, కార్యకర్తలు, బూచేపల్లి అభిమానులు బయలుదేరి వెళ్లారు.





# మీ భవిష్యత్తుకు నాది భరోసా

**నారా లోకేష్ ను కలిసిన గరటయ్య, కృష్ణ చైతన్య**

అద్దంకి, మేజర్ న్యూస్: మీ భవిష్యత్తుకు నాది భరోసా.. తెదేపా అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



అన్నారు. హైదరాబాదులోని లోకేష్ ఇంటి వద్ద అద్దంకి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచు గరటయ్య ఆయన కుమారుడు కృష్ణ చైతన్య గురువారం ఉదయం కలిశారు. లోకేష్ ఆహ్వానం మేరకు హైదరాబాద్ చేరుకున్న గరటయ్య కృష్ణ చైతన్య లతో లోకేష్ ఇష్టగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే కృష్ణ చైతన్య, గరటయ్యలకు సరైన స్థానం కల్పిస్తామన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని తెదేపా అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. లోకేష్ ను కలిసిన వారిలో గరటయ్య, కృష్ణ చైతన్య తో పాటు చింతల పేరయ్య చౌదరి, రావి శ్రీధర్, ధూళిపాళ్ల చిరంజీవి ఉన్నారు.

# తొలిరోజు ఒక నామినేషన్

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి తొలిరోజు గురువారం ఒక నామినేషను దాఖలైంది. చీమకుర్తి పట్టణంలోని ఆర్.ఓ. కార్యాలయంలో సంత నూతలపాడు అసెంబ్లీ నియో జకవర్గ బి.ఎస్.పి. అభ్యర్థిగా కైలా వెంకట్రావు నామినేషన్ పత్రాన్ని జాయింట్ కలెక్టరు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణకు అందజేశారు. ఆర్.ఓ.తో పాటు చీమకుర్తి తహశిల్‌దారు సురేష్ తదితరులు ఉన్నారు.







# జగన్‌రెడ్డి గద్దె దిగడం ఖాయం

**- పంచాయతీలను నిర్వీయం చేసిన జగన్**

**- పువ్వాడి వెంకటేశ్వర్లు, ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరిన సర్పంచ్ దారపనేని**

**- తూర్పు కోడిగుడ్లపాడులో వైసీపీ వీడి టిడిపిలో చేరిన 28 కుటుంబాలు**

**- టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర**

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజా వ్యతిరేక విధానాలతో నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న సీఎం జగన్ వచ్చే ఎన్నికలలో ఓటమి గద్దె దిగడం ఖాయమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, 25 కుటుంబాలు వైసీపీ వీడి గురువారం టిడిపిలో చేరారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని టిడిపిలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో కనీసం మౌళిక వసతులు చేసేందుకు కూడా వైసీపీ ప్రభుత్వం నిధులు ఇవ్వలేదన్నారు. వైసీపీ పాలనలో నాయకులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసిన సందర్భాలు ఎక్కడ లేవన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తప్పకుండా కావాలన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. సర్పంచ్ దారపనేని కొండబాబు, మాజీ సర్పంచ్ దారపనేని రాజేశ్వరరావు, వార్డు సభ్యులు నరసింహారావు, తిరివీధి వెంకటస్వామి, అద్దంకి నాగేశ్వరరావుతో పాటు 28 కుటుంబాలు చేరిక టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, మన్నం రమణయ్య, తిరివీది చంద్రశేఖర్, దారపనేని గిరిబాబు, దారపనేని మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనతోనే మాదిగలకు న్యాయం





దర్శి, మేజర్‌న్యూస్: మాదిగలకు న్యాయం చేసింది టిడిపినేనని ఎస్సిలకు న్యాయం చేసింది చంద్రబాబు నేనని యం.ఆర్.పి.ఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ అన్నారు. గొట్టిపాటి కుటుంబనికి రాజకీయ పదవులు కొత్త ఏమి కాదని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తాత హనుమంతు రావు సమితి అధ్యక్షులుగా ఎమెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పని చేసారని అన్నారు. గొట్టిపాటి హనుమంత రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సివిల్ సప్లైసు మంత్రి గా పనిచేసారని అన్నారు. ఆయన ఆ పదవి కాలంలో ఉన్నంత కాలం ప్రజలు శ్రేయస్సు కోసం పనిచేసారని అన్నారు. ఆ శాఖ ఎప్పుడు లోటు బడ్జెట్‌లో ఉండేదాని ఆయన ఆ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో అవినీతికి తావు లేకుండా పని చేసి 365 కోట్లు ఆదాయం వచ్చేటట్లు చేసిన మంత్రి స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు అని అన్నారు. గొట్టిపాటి కుటుంబం ఎప్పుడు ప్రజలు శ్రేయస్సు కోరే వారని అన్నారు. వివాద రహితులుగా పనిచేసేవారు అని అన్నారు. అందుకు నిదర్శనం సంత మాగులూరునేన్నారు. అక్కడ ప్యాక్షన్ రాజకీయాలు ఉండగా గొట్టిపాటి లక్ష్మి తండ్రి నరసయ్య ఇరు వర్గీయులతో మాట్లాడి శాంతి పావురాలను ఎగురవేసిన ఘనత గొట్టిపాటి కుటుంబంకే దక్కుతుందని అన్నారు. నరసయ్య రెండు దపాలు ఎమెల్యేగా పనిచేసిన కక్షలు, గొడవలు లేకుండా చేసారని అన్నారు. గొట్టిపాటి లక్ష్మి బాబాయి రవి కుమార్ నాలుగు సార్లు ఎమెల్యేగా పనిచేస్తున్నారని ఏ గ్రామంలో నైనా గొడవలు ప్రోత్సహించిన సందర్భాలు లేవని అన్నారు. గొట్టిపాటి కుటుంబానికి పదవులు కొత్త ఏమి కాదని, ఆ కుటుంబ మే పదవులకు అలంకరణ అన్నారు. టిడిపి గెలుపుకు ఎస్సి ఆర్థిక అభివృద్ధికి మలుపు అన్నారు. దర్శిలోని టిడిపి కార్యాలయంలో గొట్టిపాటి లక్ష్మి, కేఎస్సిల మద్దతు పలికారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థిని గొట్టిపాటి లక్ష్మి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తొరటి ఆనంద్ మాదిగ, జిల్లా కార్యదర్శి బుట్టే వెంకట్రావు మాదిగ, మార్కు, యోగయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర నరసింహారెడ్డి విజయం ఖాయం

**- ఇంటింటి ప్రచారంలో పువ్వాడి వెంకటేశ్వర్లు**

పామూరు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికలలో కనిగిరి నియోజకవర్గంలో కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయం ఖాయం అని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు గురువారం సాయంత్రం పట్టణంలోని అంకాలమ్మ వీధిలో పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయి వైసీపీని ఇంటికి పంపించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వద్దామన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్, బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), షేక్ గౌస్ బాషా, కొండిశెట్టి రమణయ్య, రహీముల్లా, నీరుకట్టు నాయబ్ రసూల్, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, డివి. మనోహర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకపోతున్న అన్నా కోడలు అనూష

పొదిలి,మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా దూసుకపోతోంది.తమ మామ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ గురువారం అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనూష నగర పంచాయతీ పరిధిలోని 11, 12వ వార్డుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు.ప్రజలకు సంక్షేమ పథకాలు ఎధావిదిగా కొనసాగాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరోమారు అధికా రంలోకి రావాలన్నారు. తన మామ అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,మాజీ వార్డు సభ్యులు మీగడ శ్వరరెడ్డి,కలశం అంజిరెడ్డి, షేక్ నూర్జహాన్‌బేగం,మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,వాకా రమాదేవి,మెట్టు రమణమ్మ,తాతా లక్ష్మి సింధూరి, గుంటూరి అనురాధ,కొత్తూరి ప్రసన్న,తాత సుభాషిణి,మాధవి,తాతా హరిత,కొండా రాధ,కొండా జ్యోతి,భూమా పద్మావతి, షేక్ గౌసియాబేగం,వరికూటి శిరీష తదితరులు పల్గొన్నారు.



# కోనను ఎన్నికల్లో ఓడించి గౌరవంగా ఇంటికి పంపుతాం: అన్నం సతీష్, వేగేశన

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంకీర్ణ కూటమి పార్టీల నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగు దేశం,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఎన్నికలు జరగకుండా అడ్డుపడి, మున్సిపల్ కమిషనర్ ద్వారా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ, బిల్డింగ్ ప్లాన్లు, ప్రొసీడింగ్స్ విషయంలోను ఎమ్మెల్యే కోన రఘుపతి అనేక అవకతవకలకు పాల్పడిన విషయం బాపట్ల ప్రజానీకానికి తెలుసన్నారు. ఎమ్మెల్యేగా బాపట్ల మున్సిపాలిటీ అభివృద్ధి చెందకుండా అడ్డు పడ్డారని నరేంద్ర వర్మ విమర్శించారు. గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రజలను దూరం చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రజలకు గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని దూరం చేసి ఈ వైసీపి ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోందని మండిపడ్డారు. యథాతథంగా మున్సిపల్ ఎన్నికలను జరిపించి అభివృద్ధి చేస్తామని అన్నారు. మున్సి టపల్ చైర్మన్ విషయంలో గత తొమ్మిది దఫాలుగా చైర్మన్ పదవిని కాపులకు కేటాయించడం జరిగిందని ఆ సాంప్రదాయాన్ని తెలుగుదేశం కొనసాగిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. తాగు నీరు, సాగు నీరు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల్ని నివారించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎమ్మెల్సీగా అన్నం సతీష్ తన పదవీకాలంలో ప్రజలకు తాగునీరు, సాగునీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని నరేంద్ర వర్మ కొనియాడారు. స్థానిక ప్రజల, నాయకుల అభిప్రాయ సేకరణతోనే వారికి అనుగుణమైన విలీన ప్రక్రియపై తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని విలీన గ్రామాల ప్రజలకు భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ బీజేపీ, జనసేన, టీడీపీల కలయికతో బాపట్ల నియోజకవర్గం నుండి కోన రఘుపతిని గౌరవంగా ఇంటికి సాగనంపుతామన్నారు. అన్నం సతీష్ ప్రభాకర్ అనే నాకు, వేగేశన నరేంద్ర వర్మకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదన్నారు, పాతికేళ్లుగా మేమిద్దరూ మంచి మిత్రులం, పదిహేనేళ్లుగా వ్యాపార భాగస్వాములుగా కలిసి పని చేశామన్నారు. జనంలో వచ్చే అపోహలను, నరేంద్ర వర్మ ని గెలిపించి ఫుల్ స్టాఫ్ పేడతాన్నారు. నేను రెండు సార్లు బాపట్ల తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సంగతిని గుర్తు చేస్తూ మూడోసారి తన మిత్రుడు వేగేశన నరేంద్రవర్మని ఎమ్మెల్యేగా గెలిపించి తనకు గొప్ప బహుమతిగా ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. రైతులకు సాగు నీరు విషయంలో తన సొంత పార్టీకి చెందిన నీటి పారుదల శాఖా మంత్రిని ఘెరావ్ చేసి రైతుల పక్షపాతిగా రైతుల పక్షాన నిలిచిన సందర్భాన్ని ఆయన మరోసారి గుర్తుచేశారు. ప్రజా ప్రతినిథులందరూ ప్రజల పక్షాన నిలబడాలన్నారు. నరేంద్రవర్మ మంచి మనసున్న వ్యక్తే కాదు, మంచి వ్యక్తిత్వం గల సమాజసేవకుడని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మూడు పార్టీల, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని గెలిపించాలన్నారు. రానున్నది సంకీర్ణ ప్రభుత్వమే గెలించేంత వరకే కాదు, గెలిచాక కూడా మూడు పార్టీలు ఉమ్మడిగా పనిచేస్తామన్నారు. బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశానికి చాలా బలమైన క్యాడర్ ఉందని కార్యకర్తలందరూ కలిసి పనిచేద్దామని తన పాత సైన్యాన్ని కోరారు. బాపట్ల రాజకీయ చరిత్రను తిరగరాసే అవకాశం వచ్చిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. తాగునీరు విషయంలో విపరీతమైన నీటి ఎద్దడి ఉందని ఈ ప్రభుత్వం బాపట్ల మున్సిపాలిటీలో మూడురోజులకొక సారి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి లో ఉందన్నారు.వైసీపీ పాలనలోని లోపాలను ఈ సందర్భంగా ఎత్తి చూపారు, సాగు నీటి విషయంలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతుంటే? ప్రత్యామ్నాయాలైన చేపలు చెరువులు, ఇసుక అమ్ముకోవడాలు లాంటి విషయాలపై దృష్టి సారించమని రైతులకు వైసీపి ప్రజాప్రతినిథులు సలహాలివ్వడం అనేది రైతుల పట్ల చిన్న చూపు చూడటమే అని మండి పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తే, స్థానిక సమస్యలు కౌన్సిలర్లు, వార్డుమెంబర్ల ద్వారా చైర్మన్ దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కారణమవుతుందన్నారు. అలా కాకుండా వైసీపి ఎన్నికలు జరగకుండా కోర్టులో తమ వారితోనే కేసులు వేయించి ఎన్నికలను జరగకుండా అభివృద్ధికి అడ్డు పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ,టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మూడు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాకూటమితో సంక్షేమ రాజ్యం

## రాష్ట్ర వ్యాప్తంగా ఫలితాలలో వార్ వన్ సైడ్

## వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి కొత్త శోభ

## ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశంలో చేరిన వలపర్ల యువత



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలన సాగించారని ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని దుర్మార్గపు అరాచక పాలనకు ఇవే చివరి రోజులని రాష్ట్ర ప్రజలంతా జగన్ సాగనంపేందుకు కంకణ బద్ధులయ్యారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో వలపర్లకు చెందిన యువత ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కోటి ఆశలతో అధికారం ఇచ్చిన ప్రజలకు సీఎం జగన్ గత ఐదేళ్లుగా విధ్వంసం అరాచకం దౌర్జన్య దోపిడి పాలన సాగించారని మండిపడ్డారు. అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతుందన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి కొత్త శోభ సంతరించుకుంటుందని, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు చేశారన్నారు. ఆయన అపార అనుభవం మేధాసంపతి ముందుచూపుతో యువత భవిష్యత్తుకు బంగారు బాటలో పడతాయని చెప్పారు.

### ఏలూరి సమక్షంలో పార్టీలో చేరిన యువత

వలపర్ల గ్రామానికి చెందిన యువత ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏలూరి ఆప్యాయత, చేసిన అభివృద్ధి, భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు యువత టిడిపిలో చేరిన వారిలో కుంచాల వెంకటేష్, తన్నీరు బాలగౌతమ్, గుంజి ధనమూర్తి, తన్నీరు వెంకయ్య, తన్నీరు గురుప్రసాద్, తన్నీరు ఆకాష్,తన్నీరు శివ, తన్నీరు అశోక్, కుంచపు ఈశ్వర్, పల్లపు సుబ్బారావు, తన్నీరు అనిల్, కుంచాల లక్ష్మయ్య, కుంచాల సాయి వెంకటేష్, గుంజి పవన్ తదితరులు ఉన్నారు.

# 22న ఆదిమూలపు నామినేషన్‌కు తరలిరావాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుతం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు కొండేపి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తరుణంలో ఈనెల 22వ తేదీన కొండేపిలో నామినేషన్ దాఖలాలు చేస్తున్నట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. గురువారం జరుగు మల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కార్యకర్తలు నాయ కులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుతం మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను నాయకులతో ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండల నుంచి ఐదువేల మంది తగ్గకుండా ప్రజలు నామినేషన్కు వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ నామినేషన్కు వచ్చే ప్రజలకు ఎటువంటి అంతరాయం కలగకుండా వాళ్లు కావలసిన వసతులు కల్పించి అధిక సంఖ్యలో నామినేషన్కు వచ్చే విధంగా కృషి చేయాలని కార్య కర్తలు నాయకులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు నామినేషన్ కార్యక్రమం పూర్త యిన తర్వాత కొండేపి నియోజకవర్గంలో ఉన్న మండలంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందినాయవా కనుక్కొని ఒకవేళ వారికి మంచి జరిగి ఉంటే మే 13వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చెవిరెడ్డి



భాస్కర్ రెడ్డి ఆది ములపు సురేష్ బాబుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ సీఎం జగన్ అయ్యే విధంగా ప్రజలు వద్దకు పరిపాల గురించి అవగాహన కల్పించాలని ఈ సమా వేశంలో కార్యకర్తలు నాయకులకు అవగాహన కల్పిం చినట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనో హర్ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మం డల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, మం డల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, మండల వైసీ పీ సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటాల పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముళ్లపాడు గ్రామ ంలోని గంజి వీరభద్రయ్య ఉన్నత పాఠశాల నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారా యణ రెడ్డి సంఘ సేవకులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రప టాలు పంపిణీ చేయడం జరిగి నది. ఫిబ్రవరి 22 ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా కోలాటం నరసింహారెడ్డి పాత్రలు వేషధారణ హెల్త్ సూపర్వైజర్ అభిబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు అలాగే వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి బేస్తవారం ఉదయం ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి దేశభక్తి కలిగినటువంటి వ్యక్తిఅని కొనియాడారు. దేశభక్తి కలిగిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి వ్యక్తులను విద్యార్థిని విద్యార్థులు ఆద ర్శంగా తీసుకున్నట్లయితే వారి స్ఫూర్తిని ఎక్కువగా నింపు కోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అప్పుడే మనలో కూడా మంచి భావాలను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి ముందుకు వెళ్తామన్నారు.

అలాగే విద్యార్థిని, విద్యా ర్థులు కూడా ఇప్పటి నుండే జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను తోటి విద్యార్థిని విద్యార్థులను గౌరవిస్తూ మన గ్రామాల్లో ఉన్నతమైన టువంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని పల్లెలు పట్టణాలు అభివృద్ధి ఎలా చెందాయి అని నిత్యం విద్యార్థులు గమ నించాలన్నారు. బాల్యం దేవుడి చ్చిన వరమన్నారు. ఈ కార్యక్రమంలో బాల వెంక టరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఎన్డీయే కూటమి నాయకులు పరిశీలన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గురువారం ఎన్డీఏ కూటమి నాయకులు స్థానిక ప్రభుత్వ వైద్యశాల (100 పడకల)ను పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా హాస్పిటల్ పరికరాలు రాకముందే ప్రభుత్వం హాస్పిటల్ ప్రారంబించడం రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రారంభించారు ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యాలు కల్పించాలని హాస్పిటల్ ముఖ్య అధికారి సూరి బాబును కలసి హాస్పిటల్‌లో కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అశోక్ రెడ్డి తమ్ముడు జగన్ రెడ్డి, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో హాస్పటల్‌ను పరిశీలించారు.

## తొలి రోజు ఆరు నామినేషన్‌లు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి శాసనసభకు ఆరుగురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖాలు చెసినట్లు ఆర్.ఓయం. వి.ఎస్.లోకేశ్వరరావు తెలిపారు. డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి రెండు సెట్లు నామినేషన్‌లు దాఖలలు చేశారు. శివ ప్రసాద్ రెడ్డి భార్య నందిని రెండు సెట్లు నామినేషన్‌లు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండా రెడ్డి నామినేషన్ వేశారు. స్వాతంత్ర అభ్యర్థిగా మంచ మీనా నామినేషన్ లు దాఖాలు చేశారు. మొత్తం ఆరు సెట్లు నామినేషన్‌లు దాఖాలు చేసినట్లు ఆర్‌ఓ తెలిపారు. శివ ప్రసాద్ రెడ్డితో పాటు ఒంగోలు యంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కొనసాగాలంటే జగన్ మళ్లీ రావాలి: సయ్యద్ గౌస్ మోహిద్దీన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రం లో కొనసాగుతున్న సంక్షేమ పాలన మరింత విస్రుతంగా కొనసాగాలంటే రాష్ట్రంలో మరోసారి వై.ఎస్.జగన్ రావాల్సిన అవసరముందని మార్కా పురం వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది తాము చెప్పడంలేదని ఈ రాష్ట్రంలోని ప్రజలేచెబు తున్నారని, ఈ ఎన్నికల్లో వాటిని నిజం చేసి వారు చూపుతారని ఆయన పేర్కొన్నారు. అన్నదాతలతోపాటు పండు ముసలి, యువత, మహిళ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా అన్ని వర్గాలకు మేలు చేసేపాలన రాష్ట్రంలోకొనసాగుతోందని ఆయన తెలిపారు. అందుకే అన్ని వర్గాలు జగన్ పాలన మరోసారి రావాలని గట్టిగా సంకల్పబలంతో కోరుకొంటున్నారని ఆయన పేర్కొన్నారు. జగన్‌కు ఓటు వేయకూడదని చెపుతున్న ప్రతిపక్షాలకు రాష్ట్రంలో ఏ వర్గాలకు న్యాయం జరగలేదో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తిరిగి జగన్‌నే సీఎం చేస్తారని, సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హితవు పలికారు.

## గొట్టిపాటి లక్ష్మి గ్రాండ్ ఎంట్రీ



కురిచేడు, మేజర్‌న్యూస్: జనసేన, బిజెపి తెలుగుదేశం ఉమ్మడి పార్టీ అభ్యర్థులైన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం మండల కేంద్రమైన కురిచేడుకు వచ్చారు. ఆమె రాకతో కురిచేడు మండల ఉమ్మడి జాబితా పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని డాక్టర్ లక్ష్మికి పూలవర్షం కురిపిస్తూ బానసంచాల పేలుస్తూ బ్రహ్మ రథం పట్టారు. ముందుగా దరిశి రోడ్‌లోని బ్రహ్మంగారి దేవాలయం, కనకదుర్గమ్మ దేవాలయం, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక సెంటర్లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానందు శ్రీ కోదండ రామాలయం స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక సెంటర్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి జాబితా పార్టీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ నేను మీ ఇంటి ఆడపడుచుని మీ అందరికీ సేవ చేయడానికి నేను దర్శి నియోజకవర్గం ఉమ్మడి జాబితా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్నానని నాకు ఒక్క అవకాశం ఇస్తే ఈ దర్శి నియోజకవర్గం అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తానని ప్రధాన సమస్య నీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తారని తెలిపారు. అలాగే నాతో పాటుగా ఒం గోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీని వాసు వాసుల రెడ్డికి కూడా మీ ఓటు వేసి అత్యధిక మె జారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం విను కొండ రోడ్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ఆఫీసును ప్రార ంభించారు. ఈ కార్యక్రమం లో దర్శి మాజీ శాసన సభ్యు లు పాపారావు, కురిచేడు మండల ఉమ్మడి జాబి తా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ సీఎం కావాలి: తాడిపర్తి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎర్రగొండపాలెం వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని రామచంద్రకోట, కడపరాజుపల్లి, దోర్నాల, అసనబాద్ గ్రామాలలో యర్రగొండపాలెం వైసీపీ అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచార కార్యక్రమం భారీగా జన సందోహం మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా రామచంద్ర కోట గ్రామంలో కార్యకర్తలు భారీగా హాజరై ఆయనకు జననీరాజనం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో వీధి వీధికి ప్రచార రథంపై తిరుగుతూ ప్రజలను కలుసుకుంటూ స్థానిక రామాలయం సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో యర్రగొండపాలెం సమన్వయకర్త వైఎస్‌ఆర్సిపి అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఇప్పటికీఅమలు చేసిన సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని దృష్టిలో పెట్టుకొని వారికి ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమం అందే విధంగా వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి ఎటువంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా లబ్ధిదారులకే చేరే విధంగా పాలన కొనసాగించడం జరిగిందని అదేవిధంగా రాబోవు కాలంలో కూడా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పరిపాలన కొనసాగించడం జరుగుతుందని ఈ సంక్షేమ రాజ్యాన్ని కొనసాగించబోతున్నదుకు ప్రతి ఒక్కరం జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాలంటే ఫ్యాను గుర్తుపై ఓటు వేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమాలలో ఎంపీపీ గుమ్మా యల్లేష్ పద్మజ, దోర్నాల మేజర్ సర్పంచ్ చిత్తూరి హారిక, మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, గ్రామాల నాయకులు ఆమిరెడ్డి రామిరెడ్డి, దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, వెన్న వెంకటేశ్వర్ రెడ్డి, కర్ర మల్లారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెన్న కాశిరెడ్డి మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఒంటేరు నాగేశ్వరరావు గుమ్మా రామంజి జమ్మి దోర్నాల సర్పంచ్ కొంగరి వెంకటరామయ్య కడప రాజుపల్లి సచివాలయం కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, వార్డు నెంబర్ తాతిరెడ్డి సుబ్బారెడ్డి, గుండారెడ్డి వెంగల్ రెడ్డి, సుబ్బారెడ్డి హాసనాబాద్ గుమ్మా పద్మజా యల్లేష్, మండల నాయకులు చిట్యాల వెంకట రమణారెడ్డి ఎక్కంటి వెంకటేశ్వర్, రెడ్డి వల్లభనేని పవన్ కుమార్, అల్లు రాంభూపాల్ రెడ్డి, పల్లా మల్లికార్జున, ఎం.రమణయ్య, వైఎస్‌ఆర్సిపి నాయకులు, వైఎస్‌ఆర్సిపి అభిమానులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులంతా ఐక్యతతో తెలుగుదేశం కూటమిని గెలిపించాలి



నిజాంపట్నం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దళితులకు చెప్పే మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని తెలుగుదేశం బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి కూచిపూడి మోహన్ రావు తెలిపారు. గురువారం మండలంలోని కూచినపూడి పంచాయతీ దళిత గ్రామాలలో దళిత తేజం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నందిగామ సురేష్ ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గ లోని దళిత గ్రామాలకు గడిచిన ఐదు సంవత్సరాలలో ఏరోజు కూడా పర్యటించలేదన్నారు. దళితల ఓట్లు పై గెలిచిన ఆయన దళితులకు చేసినది ఏమీ లేదన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంలోని దళితులకు దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని 20 24 సంవత్సరం ఎన్నికలలో నియోజకవర్గంలోని దళితులందరూ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి అనగాని సత్య ప్రసాద్, పార్లమెంట్ అభ్యర్థి టీ కృష్ణ ప్రసాద్ కి రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీ తీసుకురావాలని ఆయన కోరారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలోనే దళిత గ్రామాలన్నీ పర్యటించి దళితులకు అవగాహన కలిగే విధంగా తీసుకువస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కూచిపూడి పంచాయ తీలోని దున్నవారిపాలెం, కర్ర వారి పాలెం, పుల్లమెరక దళిత గ్రామాలలో పర్యటిచి ఇంటింటికి ప్రచారం చేసి వారికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ చుక్కా కోటయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దున్న సంగీతరావు, ఎంపీటీసీ రామారావు, ఎమ్మార్పీఎస్ బేతపూడి భాస్కర్, జల్లి క్రాంతి, నన్నా జయరాం, ఆలూరి దానియేల్, ఆలూరి బిక్షాలు, ఇంకా ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, దళితులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీల నాయకులు భట్టిప్రోలులో 15వ రోజైన గురువారం ఆదియ్యా చెరువు వద్ద నుండి,అమ్మవారి చెట్టు పరిసర ప్రాంతాలలో ,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టప రిహారం అందలేదన్నారు.డ్వాక్రా పొదుపు సంఘాల మహి ళలకు చేయూతనిధులు కూడా అందలేదని ఆయన ఆవే దన వ్యక్తపరిచారు.ఈనెల 22న మాజీమంత్రి ఆనందబాబు నామినేషన్ వేయనున్నారని ఆ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని సాయిబాబా కోరారు.ఈ కార్యక్రమంలో నా యకులు డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీల రావు, ఆదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,కొతరపు శివ నాగేశ్వరరా వు,ఇంతి యాజ్,కుందేటి కోట్లు,కనపర్తి రమేష్,పోకూరి సురే ంద్ర,వేల్పూరి వెంకట్రావు,లంకా ప్రసాద్,బలిజేపల్లి అర్జున రావు,పద్మజా సుబ్బు,లంక మురళి,కంభం సుధీర్, ఇంతి యాజ్, యార్లగడ్డ పాండురంగారావు, పునుగుపాటి పున్నారా వు,ఆదిన బసవన్నయ్య ఇంతియాజ్,కుక్కల గోపి, బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పశువుల బీడుభూమిలో అక్రమాలు తొలగించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయతీ పరిధిలో ప్రభుత్వ పశువుల బీడు భూమిపై ఎటువంటి కార్యకలాపాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినా యథేచ్ఛగా కొందరు అక్రమించుకుని పాకలు వేసుకుంటున్నారని రెవెన్యూ అధికారులు ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ పశువుల బీడుభూమిని కాపాడాలని సిఎస్ పురం సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య మండల డిప్యూటీ తహశీల్దార్ షలోమీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎస్ పురం పాములవారి కాలనీ(బిసికాలనీ) సమీపంలో గ్రామానికి సంబందంలేని కొందరు అక్రమించుకుని గుడిసెలు వేసుకున్నారని వెంటనే చర్యలు తీసుకుని తొలగించి ప్రభుత్వభూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని అన్నారు.



## వైసీపీకి ఉప్పూడి ఎంపీటీసీ అల్లంశెట్టి రాజీనామా



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎంపీటీసీగా ఎన్నికై 30 నెలలు గడిచినా నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మౌలిక సదుపాయలై న రోడ్లు, తాగు నీరు విద్యుత్ లైట్లు లాంటి సదుపాయాలు కల్పించ లేకపోయానని రేపల్లె మండలం ఊపూడి గ్రామ పంచాయతీ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు అల్లం సెట్టి నరేష్ వాపోయారు. గురువారం ఎంపీటీసీ పదవికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని మీడియాకు అందజేశారు. ఈ సందర్భంగా అల్లం శెట్టి నరేష్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పై చెప్పలేనంత ఇష్టం ఉందని సీఎం జగన్ పై అపారమైన గౌరవం, విశ్వాసంతో ప్రజలకు సేవలు అందించలనే లక్ష్యంతో రాజకీయాలలోనికి వచ్చానని తెలిపారు. అయితే ఎంపీటీసీ ఎన్నికల సమయంలో ఉప్పూడి, అరవపల్లె పంచాయతీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చానని చెప్పారు. కనీసం ఒక్క రోడ్డు కూడా వేయలేకపోవటం బాధ కల్గిస్తుందని ఆవేదన చెందారు. వేసవిలో నీటి ఎద్దడి ప్రారంభమైనా ప్రజలకు బిందె తాగు నీళ్ళ కూడా ఇప్పించలేక పోతున్నందుకు బాధపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడని పదని నాకు అవసరం లేదని, పదవుల కోసం పెదవులు మూసుకుని ఉండలేమా న్నారు. పదవి, హోదా కంటే ఆత్మ గౌరవం ముఖ్యమని భావిస్తున్నట్లు చెప్పారు. కాబట్టి పార్టీతో పాటు రాజకీయాల్లో నైతిక విలువలకు కట్టుబడి వైసీపీ వలన నాకు లభించిన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తున్నానని పదవి లేకపోయినాఉప్పూడి పంచాయతీ ప్రజలకు సేవ చేయడానికి ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటానన్నారు. స్థానిక రాజకీయ పరిస్థితులు, ప్రజల అభీష్టం మేరకు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజల్లో తనకు ఈ మాత్రం గౌరవం గుర్తింపు ఉందంటే అది వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ వలనే అని చెప్పారు. ఉప్పూడి, అరవపల్లె పంచాయతీ ప్రజల సహకారంతో పాటు.. వైసీపీ కార్య కర్తల కష్టం, కృషి వలనే ఎంపీటీసీగా గెలుపొందానని చెప్పారు. గత 12 ఏళ్ళుగా నాకు మద్దతునిచ్చిన ఉప్పూడి పంచాయతీలో ప్రతి ఒక్కరకీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బీఫాం ఇచ్చి ఎంపీటీసీగా అవకాశం కల్పించిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావుకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## పోలెంరెడ్డి సూరా రెడ్డిని కలిసిన లలిత్ సాగర్

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో తెదేపా సీనియర్ నాయకులు పోలెంరెడ్డి సూరారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా స్థానిక రామాలయంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, కూటమి



ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి శాగం కొండారెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షులు వీరనాగి రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## యరజర్లలో భగీరథ ఉచిత ఆర్వో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: మండలంలోని యరజర్ల గ్రామంలో భగీరథ కెమికల్స్ మేనేజింగ్ డైరెక్టర్ సింగవరపు చంద్ర శేఖర్ ఆదేశాల మేరకు వారి తండ్రి పేరు మీద స్థాపించిన 'సింగవరపు కోటేశ్వర రావు చారిటబుల్ ట్రస్ట్' ద్వారా గురువారం ఉచిత ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ట్రస్ట్ కోశాధికారి చెన్నారెడ్డి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యరజర్ల గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రాములమ్మ, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, పువ్వాడ రామయ్య, కొనికి బ్రహ్మయ్య, కంకణాల శ్రీనివాసులు, కంకణాల ఆంజనేయులు, చెరుకూరి వెంకట శేషయ్య, చెరుకూరి



రాఘవరావు, చెన్నుపాటి భాస్కర రావు, కంకణాల తిరుపతి స్వామి, చల్లా శ్రీనివాసులు, దామచర్ల కోటేశ్వరరావు, పోకూరి అంజమ్మ, కంకణాల సుశీల, యరజర్ల గ్రామ ప్రజలు, భగీరథ ఫ్యాక్టరీ మేనేజర్ కాకాని హరిబాబు మరియు ఫ్యాక్టరీ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేశారు.

## నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా మండలంలోని



అన్ని గ్రామాల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## మండల వైసీపీ నాయకత్వ సమన్వయ లోపం

### – వలసలు నివారించేది ఎవరు...?

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలో వైసీపీ నాయకత్వంలో వర్గ బేధాలు రోజు రోజుకి అట్టడుకుతున్నాయి. నాయకుల మధ్య సమన్వయ లోపం గ్రామాలల్లోను కార్యకర్తల మనోవేదనకు గురిచేస్తుంది. మండల స్థాయి ఏ నాయకునితో ఎక్కువ అనుబందాన్ని కలిగి ఉంటే మరో మండల స్థాయి నాయకుడు కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తున్నారని వివిధ గ్రామాలల్లోని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. సమన్వయ కమిటీ నామ మాత్రంతో గ్రామాలల్లో కార్యకర్తల మధ్య అంతర బేధాలు కొనసాగుతున్నాయి. వైసీపి అభ్యర్థిగా మేరుగ నాగార్జున రావటం ఆయనకు నియోజకవర్గంపై ఎటువంటి అవగాహన లేకపోవటం మండలంలోని నాయకుల ఇష్టానుసారంగా వ్యవహరించటానికి దోహదపడుతుంది. కొంత మంది నాయకులు అంతర బేదాలను పోషిస్తూ పరోక్షంగా ప్రత్యర్థి పార్టీకి అనుకూల వాతవారణం సృష్టిస్తాన్నారేమో నన్న అనుమానాలు కార్యకర్తలల్లో నెలకొంది. గత 10 సంవత్సరాల నుండి పార్టీలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు మనోవేదనకు గురిఅవుతున్నారు. నేడు అధికారంలో ఉండి కూడా సమన్వయాన్ని కొనసాగించలేక పోతున్నారని గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలల్లో అభివృద్ధి పనులు, వివిధ పదవుల విషయాలల్లో ఉన్న లోపాలను సరిదిద్ద లేక నాయకులు చేతులె త్తేయటంతో ఏ రోజు.... ఏ గ్రామంలో..... ఏ నాయకుడు.... పార్టీ వీడుతున్నాడో ఆందోళన కలిగిస్తుందని, నిజమైన కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురిఅవుతున్నారని కార్యకర్త తన భావాన్ని వ్యక్త పరచాడు.

## టీడీపీలో చేరికలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ పరిధిలోని ఉప్పరపాలెం ఎస్సీ కాలనీకి చెందిన కొణిదెల నాగార్జున, కొణిదెల పవన్ కళ్యాణ్ కుటుంబాలు గురువారం కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర



రావు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కుటుంబాలు వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరాయి. నాగేశ్వరరావు పసుపు కండువా కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొట్టె బ్రహ్మయ్య, గంజి హరికృష్ణ, దాసరి వెంకటరావు, తొట్టెంపూడి మాల్యాద్రి, వెలిచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి







అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి, కొరిసపాడు, సంతమాగులూరు మండలాల్లో గురువారం జరిగిన పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. కొరిసపాడు మం డలం మేదరమెట్ల గ్రామంలో పాత గుంటూరు రోడ్డు నందు జయరాం ఎంటర్ప్రైజెస్ నూతన షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని మోదేపల్లి గ్రామానికి చెందిన కూరపాటి వెంకట రామారావు బాలకోటేశ్వరమ్మ దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై వరుడు సాయి జగదీష్‌ను, శంకవరపాడు గ్రామానికి చెందిన ఏనుగు బ్రహ్మ రెడ్డి రమాదేవి దంపతుల కుమారుని వివాహం పరిష్కరించుకొని హాజరై వరుడు సుంకిరడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. సంతమాగులూరు మండలం అడవి పాలెం గ్రామానికి చెందిన దిండు సుబ్బారావు పున్నమ్మ దంపతుల కుమారుని వివాహ సందర్భంగా హాజరై వరుడు అజయ్ బాబును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ఆయా గ్రామాల స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## న్యాయం గెలుస్తుందనడానికి నిదర్శనం

### – ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: దళితులకు శిరోముండనం చేసి అవమానించిన వైసీపీ నాయకుడుకి శిక్ష పడడం న్యాయం గెలుస్తుందనడానికి నిదర్శనమని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక కొత్తపేట బైపాస్ పక్కన ఉన్న పార్టీ కార్యాలయంలో గురువారం ఎంఎం కొండయ్య సమావేశంలో



ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ 1996 సంవత్సరంలో ఐదుగురు దళితులకు శిరోముండనం చేసి త్రిమూర్తులు అవమానపరిచారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసుకు సంబంధించి ఎట్టకేలకు తీర్పు విడుదల అయ్యి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులకు 18 నెలల జైలు శిక్ష పడడం హర్షణీయమన్నారు. విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం తోట త్రిమూర్తులకు జైలు శిక్ష విధించడం పట్ల నందిగామ నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థిని తంగిరా సౌమ్య కీలక వ్యాఖ్యలు చేశారన్నారు. వైయస్సార్ సీపీ దళిత ద్రోహుల పార్టీ అని, దళితులను అవమానపరిచిన వారికి వైయస్ జగన్మోహానరెడ్డి ఆశ్రమిస్తారని మరో సారి రుజువైందని అన్నారు. జగన్ పాలనలో డాక్టర్ సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రమణ్యం వరకు అనేక మంది దళితులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళజత యువకుడు కాంద్రు శ్యామ్‌కుమార్‌ను కొందరు శాడిస్టులు నిర్భంధించి, నాలుగు గంటలపాటు చిత్రహింసలు పెట్టారని, దాహం వేసి, తాగేందుకు నీళ్ళు అడిగితే మూత్రం పోసి సభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరించడం హేయమైన చర్యఅని మండి పడ్డారు. వైయస్ జగన్మోహానరెడ్డికి ఏ మాత్రం మనస్సాక్షి ఉన్న దళితులపై దాడులు చేస్తున్న వారికి కఠినంగా శిక్షించాలా చూడాలన్నారు.

## గణపతికి కరణం వెంకటేష్ పూజలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు గణపతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక 20వ వార్డులోని అమరావారివీధిలో కొలువైన గణపతుని కరణం వెంకటేష్‌బాబు గురువారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు



ప్రత్యేక పూజల అనంతరం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి, ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను, సీఎంగా వైయస్ జగన్మోహనరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, కల్లగుంట అంజమ్మ, చిన్ని లీలాధర్, చిలుకోటి శ్రీనివాసరావు, మామిడాల సుబ్బారావు, చెమిటి బాలు, శ్రీరామ్ సురేష్; గ్రంధి రామకృష్ణ, తడవర్తి అనిల్, మనిదీప్, కొత్తమాసు రామకృష్ణ, కోట రోశయ్య తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కరణం అభిమానులు తదితరులున్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలు చూసి ఆదరించండి

కనిగిరి, మేజర్‌న్యూస్: సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు చూసి ఎన్నికల్లో వైసీపిని ఆదరించాలని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, ఎంపిపి దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని చిన్న అలవలపాడు గ్రామపంచాయతీలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం వైసీపి ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేసిన



ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైసీపి ఎమ్యెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, సంగటి మహేంద్ర, శ్రీహరి రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, నాగర్జున రెడ్డి, ఉండేల కృష్ణారెడ్డి, శీలం శివారెడ్డి, వేమన ఆదినారాయణ, గొల్లపోలు ప్రసాదు, పత్తి సురేష్ రెడ్డి, ఉండేలా సుబ్బయ్య, ఉండేలా యాసయ్య, సంగటి బాబు, కొండా వెంకట రెడ్డి, కొండా వెంకట రమణయ్య, వేమన బ్రహ్మయ్య, పాప కొండయ్య, కొండా చలపతి, సంగటి వెంకటేశ్వర్లు (వెంకట స్వామి), గురువారెడ్డి, కమతం తిరుపతి రెడ్డి, కమతం పెద్దయ్య, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ కు సెలెక్ట్ అయిన రాహుల్ జగన్నాధం కు అభినందనలు

అద్దంకి, మేజర్ న్యూస్: సివిల్ సర్వీస్ లో మొదటి ప్రయత్నంలోనే ఐపీఎస్ కు సెలెక్ట్ అయిన జగన్నాథం రాహుల్ కు అభినందన సభ పట్టణంలోని భాష్యం పాఠశాల నందు గురువారం ఉదయం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ జి వి ఎస్ ఆర్ కే శాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో



భాష్యం విద్యాసంస్థల జోనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాయి గణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల పూర్వపు విద్యార్థి సివిల్ సర్వీసులో మొదటి ప్రయత్నం లో 873 వ ర్యాంకు సాధించడం పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాహుల్ ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు. జగన్నాథం రాహుల్ మాట్లాడితూ తమ తల్లిదండ్రులు జగన్నాథం బాబూరావు ప్రభావతి చదువు పై మక్కువతో బాగా కష్టపడి చదివి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా అద్దంకి మండలంలో పనిచేస్తున్నారని వారు నన్ను వెన్నంటి ఉండి వారు అందించిన ప్రోత్సాహంతో తాను ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు. తన ఉన్నత అభివృద్ధికి తన తల్లిదండ్రులతో పాటు భాష్యం ఉపాధ్యాయుల ప్రోత్సాహం ప్రేరణ తనకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. అనంతరం రాహుల్ ను పాఠశాల ప్రిన్సిపాల్ జి వి ఎస్ ఆర్ కె శాస్త్రి, జెడ్‌ఈఓ సాయి గణేష్, సంస్థల డైరెక్టర్ భాష్యం రామకృష్ణ సంస్థ తరపున మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మర్రిచెట్లపాలెం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు

### – ప్రతి వాహనం తనిఖీ చేస్తాం – చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు

చీమకుర్తి, మేజర్‌న్యూస్‌: ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయటం జరుగుతుందని చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు తెలిపారు. చీమకుర్తి మండలంలోని మర్రిచెట్లపాలెం (ఒంగోలు–కర్నూలు రోడ్డు) వద్ద గురువారం చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీమకుర్తి సి.ఐ.దుర్గా ప్రసాదు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసే వరకు చెక్‌పోస్టు ఉంటుందన్నారు. 24 గంటలు సిబ్బంది వాహనాలను తనిఖీలు చేస్తారన్నారు. ఏ ఒక్క వాహనాన్ని వదలకుండా తనిఖీలు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. అక్రమ మధ్యం, నగదు, బంగారం, వంటి వాటిని నిరోధించేందుకే చెక్‌పోస్టు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏమైనా పెద్ద మొత్తంలో వస్తువులను తరలించే సమయంలో ఖచ్చితంగా సంబందించిన ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సి.ఐ.సూచించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎస్.ఐ.క్రిష్ణయ్య, ఎన్నికల సిబ్బంది భాస్కర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచి ఏ.యస్.ఐ.సురేష్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారంలో బిఎన్

మద్దిపాడు, మేజర్‌న్యూస్‌: మండలంలోని మద్దిపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ముస్లిం కాలనిలో ప్రజలు రంజాన్ తోఫా లేదు, దుల్హన్ పథకాలు లేవు, ఇమాంలకు నెలకి 5000అన్నారు లేదని తెలిపారు. ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, తరువాత తక్కువ ధరకు సరఫరా, ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరణ, మళ్ళీ అందరం బాగుండాలి అంటే తెలుగుదేశం రావాలి, అభివృద్ధి కావాలి అంటే తెలుగుదేశం రావాలి అని ప్రజలకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, ఆడక స్వాములు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షులు కడియాల రఘు బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నున్న బాల సుబ్రహ్మణ్యం, నవులూరు శివకృష్ణ, చుంచు హరిబాబు పాటిబండ్ల చెంచయ్య ,షేక్ అబ్దుల్ హకీమ్, షేక్ దౌలత్, షేక్ అబ్దుల్ వహబ్, షేక్ అబ్దుల్ కలామ్, షేక్ అబ్దుల్ జలీల్, బాపట్ల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగరాజు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి వెంకట రమణ, యరగర్ల చైతన్య, పాటిబండ్ల రవి, పాటిబండ్ల పరిశుద్ధం, పాటిబండ్ల నరసింహారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

### - ఎఎస్పీ శ్రీధర్

కొండపి, మేజర్‌న్యూస్‌: ఎన్నికల వేళ్ళ గ్రామాల్లో ప్రజలు గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని, శాంతి భద్రతలకు విగాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పి (క్రైమ్) శ్రీధర్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) కొండపి పీఎస్ పరిధిలో పలు గ్రామాలను సందర్శించి ఓటర్లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా .ప్రజలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించు కునేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు ప్రతీ ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహనా పెంచుకొని పాటించాలని సూచించారు. గ్రామాలు, కాలనీలలో ఎన్నికల వేళ గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా అందరు సహకరించాలని కోరారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ వెంట కొండపి సీఐ పాండురంగారావు, ఎస్సై కృష్ణబాజీ, సిబ్బంది ఉన్నారు.



# షరిలమ్మ చేతుల మీదుగా

# బి-ఫారం అందుకున్న రంగస్వామి

గిద్దలూరు, మేజర్‌న్యూస్‌: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనంతపూర్ ధర్మవరం రోడ్లు నారావారిపల్లెలో పీసీసీ అధ్యక్షులు షర్మిలమ్మ కలిసిన కాంగ్రెస్ పార్టీ బీ-ఫారం తీసుకున్న గిద్దలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి తీసుకొని షర్మిలమ్మతో మీరు కాంగ్రెస్ పార్టీ నాకు నమ్మి పార్టీ ఇచ్చినందుకు మల్లికార్జున కర్గేకి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మౌనిక టాగూర్, కెవిపి రామచంద్రరావుకి, ఏం రఘువీరా రెడ్డికి, గిడుగు రుద్రరాజుకి, పల్లం రాజుకి, సిరివెళ్ల ప్రసాద్‌కి, మస్తాన్వలికి, అధ్యక్షుడు సుధాకర్ రెడ్డికి తదితర కాంగ్రెస్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గిద్దలూరులో నామినేషన్ ఈనెల 21న వేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.



# ఈదరలో పోలీసులు కార్బన్ సెర్చ్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్‌: స్థానిక ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్బన్ సెర్చ్ నిర్వహించారు. మండలంలోని అత్యంత సమస్యాత్మకమైన ఈదర గ్రామంలో సిఐఎస్ఎఫ్ బలగాలతో ఎస్ఐ కార్బన్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చూసించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# టీడీపీలోకి చేరిన వైసీపీ సీనియర్ నాయకులు కూనం అంజిరెడ్డి

### - టీడీపీ కండువా వేసి ఆహ్వానించిన బి.ఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్‌: సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చీమకుర్తి మండలం పిడతలపూడి గ్రామానికి చెందిన కూనం అంజిరెడ్డి సంతనూతలపాడు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరినారు. సర్పంచ్ పాలవలి సింగారెడ్డి, వైస్ సర్పంచ్ కొంగల లక్ష్మణ్, గ్రామ గ్రామ పార్టీ అధ్యక్షులు, చిదానబోయిన వెంకట్రావు, కొంగల ఆదినారాయణ, కడియాల సుబ్బారావు గారు, తుమటి వెంకట్రావు, గాలి వెంకట సుబ్బయ్య, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, బ్రాహ్మనాయుడు, నరసింహ చారి, అంకమ్మ రావు, భ్రహ్మేశ్వరరావు, వాకా శ్రీనాస్ రెడ్డి, సురే భాస్కర్ రెడ్డి, కృష్ణయ్య ,కొండల్, ఆదాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో జైసింహారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని నందనవనం, గముళ్లపాలెం, కొత్తూరు గ్రామంలో సూరగాని శ్రీరాములు, కండె ఆదిలక్ష్మి, సూరిశెట్టి రమణయ్యల వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జై సింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# శ్రీపతి సతీష్ నామినేషన్ దాఖలు

### - ఇండియా కూటమి అభ్యర్థి శ్రీపతి సతీష్‌ను గెలిపించండి

### - మీడియాతో శ్రీపతి ప్రకాశం, ఈదా సుధాకర్ రెడ్డి

కొండపి, మేజర్‌న్యూస్‌: కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి శ్రీపతి సతీష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను పార్టీ నేతలతో కలసి అందచేశారు. అనంతరం మీడియాతో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, జిల్లా పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి మాట్లాడారు. ఇండియా కూటమి అభ్యర్థి శ్రీపతి సతీష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి సతీష్ మాట్లాడుతూ దశబ్దాలు గడుస్తున్నా దేశంలో, రాష్ట్రంలో చెప్పుకో దగ్గ అభివృద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు, అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒకరు హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో వై.ఎస్.షర్మిల నాయకత్వంలో రాష్టని పురోభివృద్ధిలోకి తీసుకొస్తామని చెప్పారు. తెలుగుదేశం, వైయస్సార్‌సీపిలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిసీసీ అధికార ప్రతినిధి ఎం. ప్రసాద్ రాజు, పిసీసీ అధికార ప్రతినిధి టీ.వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు కె.జి.మస్తాన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# మొదలైన నామినేషన్ ప్రక్రియ

చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఎన్నికల పోటీల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియ మొదటి రోజు మాజి మంత్రి స్వర్గీయ ప్రగఢ కోటయ్య మనమడు పోలిశెట్టి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశాడు. స్థానిక ఆర్‌డీవో కార్యాలయంలో గురువారం పోలిశెట్టి శ్రీనివాసరావు నామినేషన్‌తో ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా డీఎస్పీ బేతపూడి ప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర్య అభ్యర్థిగా పోలిశెట్టి శ్రీనివాసరావు తన నామినేషన్ పత్రాన్ని మొదటిగా అందజేశారన్నారు. నామినేషన్ పత్రాన్ని సమర్పించే అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే ప్రవేశముందని, నియోజకవర్గంలో 144, 31 సెక్షన్‌లు అమలులో ఉన్నాయన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే సహించేదిలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, ఎస్సైలు, వేమన, వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత

చీరాల రూరల్, మేజర్ న్యూస్: సముద్ర తీరానికి ఆహ్లాదం కోసం వచ్చి సెల్‌ఫోన్లు (చరవాణీలు) పోగొట్టుకున్న హైదరాబాదీలకు ఈపూరుపాలెం ఎస్సై శివకుమార్ అప్పగించారు. మండలంలోని వాడరేవు సముద్ర తీరానికి హైదరాబాద్ నుంచి వచ్చిన ఇరువురి ఫోన్లు గురువారం పోయాయి. బాధితుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై శివకుమార్ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గంటల వ్యవధిలోనే వారి సెల్‌ఫోన్లు గుర్తించి, బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్సై శివకుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.



# భారీగా వైసీపీలోకి టిడిపి శ్రేణులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో భారీగా టిడిపి శ్రేణులు వైసీపీలోకి చేరారు. స్థానిక ఐక్య నగర్‌కు చెందిన అనేక కుటుంబాల వారు గురువారం కరణం వెంకటేష్‌బాబు సమక్షం లో వైసీపీ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు వైసీపీ లోకి చేరిన 50 కుటుంబాల టిడిపి నాయకులను సాధరంగా ఆహ్వానించి, వైసీపీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తేళ్ళ ప్రశాంత్‌రాజ్, మాచర్ల సైమన్, తేళ్ళ కోటేశ్వరరావు, దుడ్డు నాగేంద్రబాబు, దుడ్డు యేసోబు, దుడ్డు క్రాంతి, దుడ్డు దావీదు, తేళ్ళ సాల్మన్, దుడ్డు సురేష్, తేళ్ళ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేటలో జోరుగా కూటమి ప్రచారం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య విజయం కోసం జోరుగా ప్రచారం ప్రారంభించారు. స్థానిక కొత్తపేటలో గురువారం ఎన్నికల ప్రచారాన్ని మాజి మంత్రి డాక్టర్ పాలేటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కూటమి నాయకులు ఇంటింటికి తిరిగి ఉమ్మడి కూటమి మ్యానిఫోస్టోను ప్రజలకు వివరించి, ఎంఎం కొండయ్యను ఎమ్మెల్యేగా బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును గెలిపించాలని కోరారు. మధు, మామిడాల శ్రీనివాసరావు, పాలవలస శ్రీని వాస్, గూడూరు శివరాంప్రసాద్ జనసేన, బీజేపీ నాయకులున్నారు.



## ఇంటింటి ప్రచారంలో దద్దాల

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పంధువ నాగులవరంలో కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు సంక్షేమ ప్రజా పరిపాలన



సాగాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కనిగిరిలో దద్దాల నారాయణ ఎమ్మెల్యే కావాలని అలానే ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపు కోసం ప్రజలందరూ సహకరించి పవిత్రమైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, ఎంపీటీసీ పాపబత్తిని నాగేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కటికల వెంకటరత్నం. ఆస్ట్రేలియా కోఆర్డినేటర్ చింతలచెరువు సూర్యనారాయణ రెడ్డి, పందుగ, నాగులారం సర్పంచ్ దమ్ము లక్ష్మి కుమారి, ఉపసర్పంచ్ రాయల బ్రహ్మయ్య, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సేవాదళ్ అధ్యక్షుడు చెన్న కృష్ణయ్య, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పొల్ల సుబ్రహ్మణ్యం, మండల పార్టీ సీనియర్ నాయకులు నాగూర్ యాదవ్, ఎలుక రమణయ్య తెలుగు రమణయ్య, శివరాం రెడ్డి, గంజి వెంకటరెడ్డి మండల యూత్ అధ్యక్షులు దమ్ము కేశవులు, సీనియర్ నాయకులు ముక్కు వెంకటేశ్వర రెడ్డి, వెంకట రమయ్య, తాతపూడి నాని, కేసరి వెంకటరెడ్డి, రాయల గురుబ్రహ్మం, సానికొమ్ము శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ అభ్యర్థి దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వైఎస్‌ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఒక సెట్ నామినేషన్‌ను ఎన్నికల అధికారి ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్‌కు అందజేశారు.



మధ్యాహ్నం వైఎస్‌ఆర్సిపి నాయకులతో కలిసి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు అనంతరం వైయస్సార్సీపీ కార్యాలయం నుంచి బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నిగ్ అధికారి పి.జాన్ ఇర్విన్‌కు అందజేశారు. దద్దాల వెంట మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, ఏపీ వాసవి సత్ర సముదాయ అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది రామణ తిరుపతిరెడ్డి ఉన్నారు. మరో సెట్‌ను ఈనెల 25వ తేదీ వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీతో నామినేషన్ వేస్తున్నట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం.

## ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్‌ను విజయవంతం చేయండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీ కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి స్థానిక ఆర్డిఓ ఆఫీస్‌లో నామినేషన్ దాఖలు చేయుచుండగా మండలంలోని వేల మంది పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు




ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా తరలి వెళ్లాలని ఆయన అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్ర గోపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి మండలంలో తెలుగుదేశం నాయకులు సమావేశం అయ్యారు. అనంతరం మండల మాజీ తెలుగుదేశం అధ్యక్షుడు శ్యామల కాశిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపుదాం

**– ప్రజలు సంతోషంగా ఉండాలంటే టిడిపి అధికారంలోకి రావాలి**

**– ఎంపి అభ్యర్థి మాగుంట,ఎమ్మెల్యే అభ్యరి కందల**

**– మాగుంట,కందులకు ఘనస్వాగతం పలికిన ఉలవా గోపి**

పొదిలిరూరల్,మేజర్‌న్యూస్: వైకాపా ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో సాగనంపుదామని ఒంగోలు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి,మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలు కోరారు. గురువారం మండలంలోని సల్లూరు, ఏలూరు,తలమల్ల, గోగినేనివారిపాలెం, ఉప్పలపాడు గ్రామాల్లో మాజీ సర్పంచ్ ఉలవా గోపి ఆధ్వర్యంలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు ఇంటింటికి తిరిగి వైకాపా అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేత విధానాలు,మోసాల గురించి ప్రజలకు



వివరించారు.అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావాలన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో అభవృద్ధి జరిగిందని గుర్తు చేశారు.వైకాపా 5 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి సూన్యమని విమర్శించారు.జగన్ ముఖ్యమంత్రి అవ్వడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ అని దుయ్యబట్టారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన మాగుంట



శ్రీనివాసరెడ్డి,కందుల నారాయణరెడ్డి,మాగుంట రాఘవరెడ్డి,జనసేన నాయకులు వరికూటి నాగరాజులకు మాజీ సర్పంచ్ ఉలవా గోపి,పలువురు నాయకులు శాలువాలు కప్పి గజమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.మహిళలు అడుగడుగునా తిలకందిద్ది హారతులు పట్టారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద,టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు,మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్,అధికార ప్రతినిధి షేక్ యాసిన్,మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్‌ఎం బాష,జిల్లా లీగల్‌సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్,మండల ప్రధానకార్యదర్శి కాటూరి శ్రీను,మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్,మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు(ఎంపి), టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్‌బాష,మాజీ ఎంపిటిసిలు సయ్యద్ ఇమాంసాహెబ్,గాలిముట్టి నరసింహారావు,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున,సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావుయాదవ్,మహిళా నాయకులు షేక్ షహనాజ్‌బేగం,యువనాయకులు షేక్ కాలేషా,మహ్మద్,ఖల్ నాయక్,షేక్ మౌలాలీ,తానికొండ వెంకట్రావ్,కల్లూరి చిన్న సోమయ్య,చిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,చినపురడ్డి వెంకటరెడ్డి,ధర్మవరపు శ్రీనివాసరెడ్డి,ధర్మవరపు సుబ్బారెడ్డి,తలమల్ల వెంకట్రావ్,ఈర్ల శ్రీనివాసరావు,ఏదుబాటి కాశయ్య,మందాటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరో మారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయం

**- ఒంగోలు పార్లమెంట్ డిప్యూటి కోఆర్డినేటర్ సుదాకర్ బాబు**

పొదిలి, మేజర్ న్యూస్: మరో మారు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఒంగోలు పార్లమెంట్ డిప్యూటి కోఆర్డినేటర్ సుధాకర్ బాబు అన్నారు. గురువారం స్థానిక బిఎల్ఎన్ గ్రాండ్లో జరిగిన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చంద్రబాబు యువతను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై దాడి చేయించడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. మార్కాపురం



ఎమ్మెల్యే అభ్యర్థి నేను ఓడిపోతే చచ్చిపోతానని చెప్పినప్పుడే ఓడిపోయారన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామాలు చేయించి ప్రస్తుతం చంద్రబాబు వాలంటీర్లకు వడివేలు ఇస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ స్థానంతో పాటు అన్ని ఎమ్మెల్యే స్థానాలు వైసిపి గెలవడం ఖాయమన్నారు. ఎన్ని పార్టీలు జతకట్టినా. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. సమావేశంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ వై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టిడిపి వీడి వైసీపీలోకి పలువురు చేరికలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీలోని అలగాయపాలెం గ్రామస్తులు కందుకూరు నియోజక వర్గం వైఎస్‌ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో



కందుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పలువురు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ మీరు పార్టీ పట్ల, నా పట్ల చూపిస్తున్న అభిమానానికి ఎంతో సంతోషిస్తున్నానని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. వాయల శ్రీనివాసులు, వాయిల తిరుపతి, వాయిల పోలయ్య, వాయిల రమేష్, వాయిల తిరుపతి, వెల్లంగారి రాములు, నాన్నగారి రాములు, వాయల అంజయ్య, నాన్నగారి పోలయ్య తదితరులు టిడిపి నుండి వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి మండల నాయకులు తెడ్డు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ప్రతినిధి వాయల మోహన్ బాబు, కటారి తిరుపతిరావు, తెడ్డు చిన్న శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలోకి భారీ చేరికలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని మూడు, ఐదు, ఆరు వార్డులకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పంగులూరు మండలం ముప్పవరం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు. వీరందరికీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పార్టీ కండువాలు



కప్పి ఆహ్వానించారు. మే 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో సింగరకొండ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నర్రావుల కొండలు, సర్వేపల్లి ఆంజనేయులు సిద్ధాంతి, వైఎస్‌ఆర్సిపి బీసీ అధ్యయన కమిటీ సభ్యుడు వెంకట సుబ్బారావు, వెంకట్రావు, మహేష్, సాయిరాం, రామయ్య, సీతారామయ్య, సిద్ధు, హనుమా చారి, శ్రీనివాసచారి, అడుగుల మల్లేశ్వరరావు, హరికృష్ణ, అనంతా చారి, లక్ష్మీనారాయణ శర్మ, చెన్నకేశవులు, సుబ్బయ్య, మస్తాన్, నర్రావుల ప్రసాద్,శ్రీనివాసరావు, సంజీవరావు, ధర్మవరపు రామయ్య, కిరణ్, తదితరులున్నారు.

## జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక అభ్యర్థి ఇవి సురేష్ నామినేషన్ దాఖలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల లోపు జరిగిన గిద్దలూరు అసెంబ్లీ నామినేషన్లు 112 గిద్దలూరు అసెంబ్లీ



నియోజక వర్గం, గిద్దలూరు ఎన్నికల అధికారి డి.నాగజ్యోతి తహసిల్దార్ కార్యాలయంలో గురువారం జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక అభ్యర్థిగా ఈవి సురేష్ బాబు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మళ్లీ అవకాశం ఇవ్వండి

### - 16వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో బాలినేని




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 16వ డివిజన్‌లో మాజీ మంత్రి, ఒంగోలు సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని నాయకులు కార్యకర్తలు వాసన్నా అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వాసన్నా ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఇప్పుడు వాడికి డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగవలసిన పని గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఆ మిగిలిన పనులను పూర్తి చేయటానికి నాకు మరో అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. గ్రామ సచివాలయం వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచి ఉన్నాడు. ఇంటి వద్దకే అందిస్తున్న సంక్షేక పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్‌ఆర్సిపి మాత్రమే అని అన్నారు సంక్షేకం అభివృద్ధి రెండు కళ్ళుగా వాళ్లేనా అందిస్తుందని తెలిపారు. ఒంగోలులో ఐదేళ్లు ఎంతో అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. రానున్న ఎలక్షన్‌లో మరొకసారి టిడిపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నా పథకాలను గురించి వివరిస్తూ అలాగే సమస్యలను తెలుసుకున్నారు.టౌన్‌అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వాసన్నా అభిమానులు పాల్గొన్నారు.

# నామినేషన్‌తో పాటు అఫిడవిట్‌ను సమగ్రంగా సమర్పించాలి

**ఉదయం 11 గంటల నుండి**
**3 గంటలలోపు నామినేషన్లు స్వీకరణ**
**మీడియాతో జిల్లా కలెక్టర్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూములో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫారం-1 ఎన్నికల నోటిఫికేషన్‌ను జిల్లాలోని అన్నీ అసెంబ్లీ నియోజక వర్గాల ఆర్వోలు ఈ రోజు ఉదయం 11 గంటల్లోపు జారీ చేస్తారన్నారు. నిర్దేశించిన కార్యాలయాల్లో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారన్నారు. అభ్యర్థులు నామినేషన్‌తో పాటు అఫిడవిట్‌ను సమగ్రంగా సమర్పించాలి. పార్లమెంటుకు పోటీ చేసే జనరల్ అభ్యర్థులు నామినేషన్‌తో పాటు రూ.25వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసే జనరల్ అభ్యర్థులు నామినేషన్‌తో పాటు రూ.10వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి వుంటుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చునని, 21న పబ్లిక్ హాలిడే కావడంతో నామినేషన్లు స్వీకరించబడవని తెలిపారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు వీడియోగ్రఫీతో ఏర్పాటు చేపట్టామన్నారు. 18నుంచి 25 వరకు నామినేషన్ ప్రక్రియ జరగనుందని, 26న స్క్రూటీని జరుగుతుందని, 29వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. అభ్యర్థులు నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు దాఖలు చేయాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు భారత ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటిస్తూ నామినేషన్ పత్రాలను దాఖలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ సూచించారు. నామినేషన్ పత్రాలతో పాటు బ్యాంకు అకౌంట్ వివరాలను అందజేయాల్సి వుంటుందన్నారు. నామినేషన్లు దాఖలు చేసే సమయంలో ఆర్వో కార్యాలయం గేటు నుంచి 100 మీటర్ల అవతల వరకు మాత్రమే వాహనాలను అనుమతి వుంటుందని, అక్కడ నుండి గేట్ వరకు 100 మూడు వాహనాలకు అనుమతి వుంటుందని, గేటు నుంచి అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి వుంటుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడంతో పాటు నామినేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సుమారు 20మంది పోటీ చేయు అభ్యర్థులకు నూతననామినేషన్‌పత్రాలను హెల్ప్ డెస్క్ నుండి అందజేశామన్నారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీ లించి ఎటువంటి తప్పులు, పొరపాట్లు లేకుండా పూర్తిచేయాలని సూచించారు. లేటెస్ట్ అఫిడవిడ్ ఫామ్-26, లేటెస్ట్ నామినేషన్ పత్రాలను మాత్రమే వినియోగించాలన్నారు. నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఎప్పటి కప్పుడు మీడియాకు తెలియ చేయడం జరుగుతుందన్నారు.





# రోడ్డెక్కిన 'డిజే' ప్రచార రథాలు

**సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం**
**ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను సూచిస్తూ**
**కదిలిన ప్రచార ఆటోలు**
**ఆటోలను ప్రారంభించిన దామచర్ల నాగసత్యలత**

ఒంగోలు, మేజర్‌న్యూస్: డిజే ప్రచార రథాలు రోడ్డెక్కాయి. సూపర్ సిక్స్ పథకాలపై విస్తృతప్రచారం చేయనున్నాయి. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితం అందజేస్తామంటూ ఏర్పాటుచేసిన ప్రచార ఆటోలను దామచర్ల సతీమణి నాగసత్యలత ప్రారంభించారు.గురువారం నగరంలోని అపార్ట్‌మెంట్ ఆవరణలో ఈ ప్రారంభించారు. ఎన్డీయేకూటమి అధికారంలోకి వస్తే పేదల జీవితాలు మారుతాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతోందన్నారు. ప్రతీ ఓటరు సైకిల్ గుర్తుకు ఓటేసి ఎన్డీయే కూటమి విజయానికి సహకరించాలని కోరారు.

### సైకిల్ గుర్తుకు ఓటేయండి...

మండల పరిధిలోని కరవాది గ్రామంలో దామచర్ల నాగసత్యలత ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నాగ సత్యలత వెంట మండల నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు ఉన్నారు.





## మంత్రాలయ దేవస్థానంలో దామచర్ల పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మంత్రాలయ దేవస్థానంలో ఎన్డీయే ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ పూజలు స్వాగతం పలికారు. అనంతరం దేవతామూర్తులకు ప్రత్యేకపూజలు చేశారు. దామచర్ల వెంట చెన్నూపాటి వేణు, పి.కిరణ్, పల్లపోతు దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

**ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే**
**అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రకాశం ఆయువు పట్టు అయిన వెలుగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయటం, రైతాంగానికి నీరు అందించటం ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు తెలియచేశారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 14వ రోజు అర్ధవీడు మండలంలోని వెలగలపాయ, బొమ్మిలింగం, చెంచుకాలనీ, గన్నేపల్లె, రంగాపురం, యాచవరం, పోతురాజుటూరు, బసిరెడ్డిపల్లె, మాగుటూరు, కొత్తూరు, నాగులవరం, కాకర్ల గ్రామాల్లో పర్యటించి, అవ్వ, తాతలు, మహిళలు గ్రామ పెద్దలను కలుసుకొని తెలుగుదేశం పార్టీ హయాంలో వెలుగొండ ప్రాజెక్టును నారా చంద్రబాబు నాయుడు 80 శాతం పనులను పూర్తి చేస్తే, అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయటానికి ఐదేళ్ల సమయం సరిపోలేదా అని ప్రశ్నించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే గతంలో రైతులకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, అన్నదాత పథకం ద్వారా పథకం ద్వారా యేటా 20వేల రూపాయలు రైతులకు అందించటం జరుగుతుందన్నారు. గతంలో తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంగ్ంలో గిద్దలూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, ఎవరి పై ఎటువంటి కక్ష సాధింపు చర్యలు చేయలేదని, తాను స్థానికుడనని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరూ మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాకు ఎన్నికల వ్యయ పరిశీలకునిగా దూకే బిశ్వాస్

### పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకు ఎన్నికల వ్యయ పరిశీలకునిగా వచ్చిన దూకే బిశ్వాస్ గురువారం ఒంగోలులో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు, కనిగిరి, దర్శి నియోజక వర్గాలకు ఈయన వ్యయ పరిశీలకునిగా వ్యవహరించరున్నారు.

# రానున్నది జగనన్న రాజ్యమే

## అద్దంకి వైసీపీ ఇంచార్జ్ పానం అనిమిరెడ్డి

సంతమాగులూరు, మేజర్ న్యూస్: రానున్న కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ముఖ్య మంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ఆయనను తిరిగి ముఖ్యమంత్రి చేస్తాయని అద్దంకి వైసిపి ఇన్చార్జి హనీమిరెడ్డి అన్నారు మండలంలోని పరిటాల వారి పాలెం గ్రామంలో ఆయన ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన



జగనన్న విద్యా దీవెన జగనన్న చేయూత అమ్మబడి చేనేతలకు చేయూత వంటి అభివృద్ధి పథకాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని భారీ మెజార్టీతో తనను రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్య బలంతో మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కానున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు కొండలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముసలారెడ్డి జెడ్పిటిసి అడవి శ్రీనివాసరావు వైసిపి మండల సీనియర్ నాయకులు ఓట్ల నాగేశ్వరరావు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో వైసిపి అభ్యర్థి దద్దాల పర్యటన

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేడు మండలకేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ప్రచారం చేస్తారని వైసీపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా సి.ఎస్.పురం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పలువురు నియోజకవర్గ ప్రతినిధులతో కలిసి రోడ్డుషో నిర్వహించనున్నారని మండలంలోని ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దద్దాల పర్యటన విజయవంతం చేయాలని తెలిపారు.



# హాజీపురంలో మన ఊరు-మన ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండల పరిధిలోని మన ఊరు మన ఉగ్ర ఇంటింటికి తెలుగుదేశం హాజీపురం గ్రామంలో శంఖారావం-సూపర్ సిక్స్ పథకాలు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019లో ఒక్క ఛాన్స అని చెప్పి నమ్మించి రైతులతో ఓట్లు వేయించుకొని రైతులను నట్టేట ముంచిన జగన్ను ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందని గత ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ ద్వారా రైతు పరికరాలు పంపిణీ చేశారని అలాగే రైతులకు వడ్డీ మాఫీ



చేశారని రైతులు బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ గెలవాలని ప్రతి ఒక్కరు సమన్వయంతో గ్రామంలోని వారందరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి మన మాజీ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని ఎంపీ అభ్యర్థి మాజీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. మన మారుమూల ప్రాంతాల్లో వెలుగొండ ప్రాజెక్ట్ వస్తేనే అభివృద్ధి చెందుతుందని ఆ ప్రాజెక్టు కోసం మన ఉగ్ర నర్సింహారెడ్డి ప్రత్యేకమైన కృషిచేసి చిన్న సన్నకారు రైతుల సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, గాయం తిరుపతి రెడ్డి, బూత్ ఇంచార్జ్ గాయం రామిరెడ్డి, ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం సుబ్బారెడ్డి, మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు అందరూ పాల్గొన్నారు.

# నేడు నాగార్జున రెడ్డి నామినేషన్

గిద్దలూరు, మేజర్న్యూస్: శుక్రవారం ఉదయం 10-30 గంటలకు గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డులో మార్కెట్ యార్డుకు సమీపంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి కుందూరు నాగార్జున రెడ్డి గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయుటకు ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో కార్యాలయం నందు నామినేషన్ వెయ్యనున్నారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్లు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, అభిమానులు, ప్రజలు పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా గిద్దలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి కోరారు.



# జనసేన పార్టీలోకి 500 కాపు సామాజిక కుటుంబాలు

## - జనసేన పార్టీలోకి ఆహ్వానించిన రాయపాటి అరుణ - కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

తాళ్లూరు, మేజర్న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో జనసేన పార్టీ సమన్వయకర్త ఎర్రం శెట్టి చిరంజీవి, కూటాల ప్రసాదు, రాష్ట్ర కాపు జేఏసి కన్వీనర్ కన్నెగంటి వెంకటేశ్వర్లు, కాపు సామాజిక వర్గ సీనియర్ నాయకులు మారిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి కాపు సామాజిక వర్గానికి చెందిన 500 కుటుంబాల వారు వైసీపీని వీడి కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య సమక్షంలో జనసేన కండువా కప్పుకుని కూటమి అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, పార్లమెంటు కార్యవర్గ సభ్యులు మానం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వి.సుబ్బయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామ లక్ష్మయ్య, దర్శి నియోజకవర్గం కాపు జేసి మహిళా అధ్యక్షురాలు ఎమ్.సుజాత, తాళ్లూరు కాపు జేఏసి కన్వీనర్ నారిశెట్టి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, నారిసెట్టి లింగారావు, భీమన్న కార్తీక్, జనసేన నాయకులు తూము



రవికుమార్, తోట కృష్ణ, సానే అశోక్, మారిశెట్టి గోపి, యద్దల సురేష్, శానే సురేష్, నగేష్, గంగుల వెంకట్రావు, వేణు కోటి, గాజుల కోటేశ్వరరావు, వేమ కోటేశ్వరావు, గాజులు బాలకృష్ణ సింగయ్య, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ప్రజలుకు తీవ్ర ఇబ్బందులు

## ఎస్. సి, ఎస్. టి, బి. సి, ముస్లిమ్ మైనార్టీ ల పై జగన్ ది కపట ప్రేమ: గొట్టిపాటి లక్ష్మి







దర్శి, మేజర్ న్యూస్. జగన్ పాలన లో రాష్ట్రం లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనాలోచిత నిర్ణయాలు ను తీసుకొని ప్రజలు పై ఇష్టాను సరం ప్రజలు పై పన్నులు వేసి బాదుడే బాదుడు కార్యక్రమం చేపట్టారని దర్శి ఎన్. డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నగర పంచాయతీ పరిధిలో ని సందు వారి పాలెం లో గురువారం గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ సభలు కు వచ్చే ప్రజా దారణ చూసి వైకాపా నేతలు ఓర్వలేక పోతు న్నారని అన్నారు. జగన్ సభలు కు, సమావేశాల కు మీడియా ప్రతినిధులు కు ప్రవేశం లేదన్నారు. జగన్ సభ లకు మీడియా ప్రతినిధులు హాజరు అయ్యితే అట్టి వారి పై చర్యలు తీసుకుంటామని మీడియా ప్రతినిధులు కు పోలీసులు నోటీసులు ఇచ్చారాని అన్నారు. మేదరమెట్ల లో జరిగిన జగన్ సభకు మీడియా ప్రతినిధులు కు నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్టం ఇదే సంస్కృతి నడుస్తుంది అన్నారు. ఓటమి భయం తోనే వైకాపా నేతలు టిడిపి నాయకులు పై భౌతిక దాడులు కు పాల్పడుతున్నారని అన్నారు. రా బోయేది కూటమి ప్రభుత్వమే నని అన్నారు. ప్రజాహితము కోసమే ఎన్. డి. ఎ కూటమి లక్ష్యం అని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఎస్. సి., ఎస్. టి, ముస్లిం మైనార్టీ ల పై జగన్ ది కపట ప్రేమ అన్నారు. నంద్యాల లో ముస్లిం కుటుంబం ఆత్మ హత్య చేసుకోవటానికి కారణం జగన్ ప్రభుత్వమేనని అన్నారు. దళిత యువకుడిని నిర్దాక్షణ్యం గా చంపి డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైకాపా దేనని అన్నారు. కోడి కత్తి కేసు లో ఎస్. సి లను, గులక రాయి కేసు లో బి. సి లను జగన్ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. మా కుటుంబం, మా పార్టీ టిడిపి, మా నాయకులు చంద్రబాబు ప్రజలు అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని అన్నారు. దర్శి నియోజకవర్గం లో తాగు, సాగు, విద్యా, వైద్యం అందచేస్తాని తెలిపారు. రాష్ట్రం ఎన్. డి.ఎ కూటమి ఆధ్వర్యంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హాస్పిటల్ నిర్మాణం చేపట్టి ప్రజలు కు సేవ చేస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ప్రజలు గొట్టిపాటిబ్రహ్మ రథం పట్టారు. మహిళా లు ఎదురేగి హరతులు ఇస్తూ పూల మాలలు వేస్తూ తోబుట్టువు లాగ ఆదరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు, టిడిపి, బి. జె. పి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపు

కొండపి, మేజర్న్యూస్: దేశాన్ని అన్ని విధాన అధోగతి పాలు చేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. పెరిదేపిలోని ముప్పరాజు శేషయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం సిపిఎం పార్టీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లా డుతూ తాము అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయటకు తెస్తామన్నారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు



చేస్తామని, అవినీతిని అరికడతామని చెప్పారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ చెప్పిన మాటలన్నీ నీటి మూటలు అయ్యాయని ప్రధానిని విమర్శించారు గడచిన పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రైతుల ఆత్మహత్యలు రెట్టింపు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం కలిసి పోటీ చేస్తున్నాయని ఈ అభ్యర్థులకు మద్దతు పలకాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.ఆంజనేయులు, మండల కార్యదర్శి కేజీ మస్తాన్ మండల నాయకులు గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, మల్లెల పెద్ద పేతురు, అంగలకుర్తి బ్రహ్మయ్య, ఏ.సూరిబాబు, పి.శ్రీనివాసరావు, ఎల్.పరిశుద్ధ రావు, ఎం.చిన్న పేతురు, పుట్టా రామారావు, జి.వందనం, ఏ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ఎక్కిన దివి పున్నారావు

నాగులుప్పలపాడు, మేజర్న్యూస్: మండలంలోని పోతవరం గ్రామంలో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ సమక్షంలో మండల వైసీపీ సీనియర్ నాయకులు దివి పున్నారావు టీడీపీలోకి చేరారు. 100 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలోకి చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల మాజీ ఎంపీపీ ముప్పావరపు



వీరయ్య, టీడీపీ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, సురేష్, గుమ్మడి సాయిబాబా, మండల మాజీ జడ్పీటీసీ షైక్ ఖజావలి, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గమాజీ సర్పంచ్ నార్నె చెంచయ్య, నార్నె అంజయ్య, శేషారావు, పొనుగుపాటి సుబ్బారావమ్మా, రావిపాటి మల్లికార్జున రావు, నార్నె అవినాష్, చుండూరి నాగేశ్వరావు, ఝాన్సీ, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

